TIMES OF VARTHA (07-03-24)ff_times of varha main (13-2).qxd 3/7/2024 6:03 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ | బుధవారం, 06 - మార్చి - 2024 | సంపుటి : 16 | సంచిక : 241 | పేజీలు 08 | వెల : 6/-


## మా ప్రభుత్వాన్ని పడగొడతారట!

- పాలమూరు ప్రజాదీవెన బహిరంగసభలో సీఎం రేవంత్
- బీఆర్ఎస్, బీజేపీలవి దుర్మార్గపు రాజకీయాలు
- మేం బాధ్యతతో వ్యవహరిస్తుంటే.. సన్నాసుల్లా విమర్శిస్తున్నారు
- రాష్ట్రానికి సహకరించకపోతే కేంద్రానికి చాకిరేవు పెడతా..
- రాష్ట్రంలో పదేళ్లూ మేమే అధికారంలో ఉంటాం.. మమ్మల్ని టచ్ చేస్తే.. మానవబాంబులై పేలుస్తాం
- తమ 90 రోజుల పాలనపై రెఫరెండానికి సిద్ధమన్న రేవంత్



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలో కాంగ్రెస్ మూడు నెలలు, ఆరు నెలలు మాత్రమే అధికారంలో ఉంటుందంటూ కేంద్రంలో మోదీ, రాష్ట్రంలో కేడీ అంటున్నారని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. ఏం అన్యాయం చేశామని కాంగ్రెస్ సర్కారును కూల్చుతామని అంటున్నారని నిలదీశారు. ఎవరినైనా ఎదుర్కొంటామని, తెలంగాణ గడ్డపై కాంగ్రెస్ పదేళ్లపాటు అధికారంలో ఉంటుందని చెప్పారు. తమను టచ్ చేస్తే అగ్నికణికలై, మానవ బాంబులై పేలుస్తామని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్, బీజేపీల దుర్మార్గపు రాజకీయాలకు పాతరేయాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ 90 రోజుల పాలనపై రెఫరెండానికి సిద్ధంగా ఉన్నామన్నారు. బుధవారం మహబూబ్‌నగర్ లోని ఎంవీఎస్ కాలేజీ మైదానంలో కాంగ్రెస్ నిర్వహించిన 'పాల మూరు ప్రజాదీవెన' బహిరంగ సభలో రేవంత్‌రెడ్డి పాల్గొని లోక్‌సభ ఎన్నికల శంఖారావం పూరించారు. సభలో రేవంత్ ప్రసంగం ఆయన మాటల్లోనే.. "మా ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల్లోనే మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, ఆరోగ్యశ్రీ కింద రూ.10 లక్షల బీమా, గృహలక్ష్మి కింద 200

## ఆగస్టు 7, 8న గ్రూప్-2




- గ్రూప్ 1,2,3 పరీక్ష తేదీలు ఖరారు ఆగస్టు
- 7,8 తేదీల్లో గ్రూప్2, అక్టోబర్ 21నుంచి
- గ్రూప్1మెయిన్స్ నవంబర్ 17,18 తేదీల్లో
- గ్రూప్-3 పరీక్షలు పరీక్షల షెడ్యూల్
- ప్రకటించిన టీఎస్‌పిఎస్‌సి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

గ్రూప్స్ ప్రిపేర్ అయ్యే అభ్యర్థుల కు టిఎస్‌పిఎస్‌సి శుభవార్త చెప్పింది. గ్రూప్-2, గ్రూప్-3 పరీ క్ష తేదీలతోపాటు గ్రూప్-1 మెయిన్స్ తేదీలను టిఎస్‌పిఎస్‌సి ప్ర కటించింది. ప్రకటించింది. ఆగ స్టు 7,8 తేదీల్లో గ్రూప్ -2 పరీక్ష ను నిర్వహించనున్నట్లు తెలంగా ణ పబ్లిక్ సర్వీసు కమిషన్ తెలిపింది. నవంబర్ 17,18 తేదీల్లో గ్రూప్ -3 పరీక్షను నిర్వహించనున్నారు.అలాగే అక్టోబరు 21 నుం చి గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు నిర్వహించనున్నట్లు బుధవారం టిఎస్‌పిఎస్‌సి ప్రకటన విడుదల చేసింది. గ్రూప్-1కు 563 పోస్టు లు, గ్రూప్ -2కు 783 పోస్టులు, గ్రూప్ 3కి 1,388 పోస్టుల భర్తీ కి టిఎస్‌పిఎస్‌సి పరీక్షలు నిర్వహించనుంది. గత నెల 24వ తే దీనగ్రూప్1 నోటిఫికేషన్ విడుదల చేసిన టిఎస్‌పిఎస్‌సి, ఇప్పటికే జూన్ 9వ తేదీన గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షను నిర్వహించనున్నట్లు ప్రకటించింది. ప్రస్తుతం గ్రూప్ 1 నోటిఫికేషన్‌కు సంబంధించిన ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ కొనసాగుతుండగా, దరఖాస్తుల సమర్పణకు మార్చి 14 చివరి తేదీగా కమిషన్ నిర్ణయించింది. దరఖాస్తులో ఏవైనా పొరపాట్లు ఉంటే మార్చి 23 ఉదయం 10 గంటల నుంచి మార్చి 27 సాయంత్రం 5 గంటల వరకు సరిచేసుకోవచ్చని టిఎస్‌పిఎస్‌సి నోటిఫికేషన్‌లో తెలిపింది. గత నోటిఫికేషన్‌లో దరఖాస్తు చేస్తున్న అభ్యర్థులకు ఫీజు మినహాయింపు ఇచ్చారు. గ్రూప్ 2 పరీక్ష ఇప్పటివరకు మూడుసార్లు వాయిదా పడింది.

## 11న ఐదో గ్యారంటీ



- భద్రాచలంలో సిఎం చేతుల మీదుగా ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభం
- ఈ ఏడాది 4.50లక్షల ఇళ్ల నిర్మాణం తొలివిడతగా ..
- నియోజకవర్గానికి 3,500 ఇళ్లు తొలుత సొంత ఇంటి స్థలంలో నిర్మాణానికే ప్రాధాన్యం
- గృహనిర్మాణ, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

మన తెలంగాణ / హైదరాబాద్ : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీ మేరకు ఆరు గ్యారంటీలలో ఇప్పటికే నాలుగు గ్యారెంటీలను అమలు చేస్తోందని, ఐదవ గ్యారంటీ ఇందిరమ్మ ఇళ్ళ పథకాన్ని ఈ నెల 11న భద్రాచలం రాములోరి సన్నిధిలో సిఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారని రెవెన్యూ, హౌ సింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. బుధవారం సచివాలయంలో హౌసింగ్ కార్పొరేషన్ అధికారులతో ఇందిరమ్మ ఇండ్లపై మంత్రి చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలి విడత గా ఈ సంవత్సరం ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇండ్లను మం జూరు చేస్తున్నామని వెల్లడించారు. హామీలు ఇవ్వడమే కాదు ఇచ్చిన ప్రతి హామీని ఆచరణలో అమలు చేయడమే ఇందిరమ్మ రాజ్యమని మంతి అన్నారు. ముఖ్యంగా పేదవాడికి సొంత ఇల్లు ఒక కల అని అది నెరవేరితే పేదవాడి ఇంట పండుగే అని ఆయనన్నారు. నిరుపేదలకు నిలువ నీడను కల్పించడం ప్రభుత్వాల తక్షణ కర్తవ్యమని, తొమ్మిదిన్నర సంవత్సరాలు ఈ రాష్ట్రాన్ని ఏలిన

మిగతా 8లో..

## కెసిఆర్ కాచుకో..

## పార్లమెంట్ ఎన్నికల్లో తేల్చుకుందాం..

- కాంగ్రెస్ 13 ఎంపీ స్థానాలను కైవసం చేసుకుంటుంది
- కేసీఆర్ మూడు స్థానాలు గెలిపించి చూపెట్టు!
- పార్లమెంట్ ఎన్నికల అనంతరం బీఆర్ఎస్ ఖాళీ కాబోతున్నది
- నాలుగు నెలల్లో కాంగ్రెస్ ప్రతిష్ట ప్రజల్లో మరింత పెరిగిపోయింది
- బిఆర్ఎస్ ప్రతిష్ట దిగజారటంతో సిట్టింగ్ ఎంపీలు, చైర్మన్లు కాంగ్రెస్‌లో చేరికలు
- కెసిఆర్ 10 సంవత్సరాల పాలనలో ఒక్క రేషన్ కార్డ్, ఇండ్ల నిర్మాణం చేపట్టకుండా అప్పుల భారం..

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



కెసిఆర్ తన పది సంవత్సరాల కాలంలో ఆర్థిక విధ్వంసం సృష్టించి, 6000 ప్రభుత్వ పాఠశాలలను మూసివేసి, కోట్లాది రూపాయల అప్పుల భారం మోపి, కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన 30 వేల కోట్ల బకాయిలను మిగిల్చి, ఒక ఇల్లు ఒక రేషన్ కార్డ్ ప్రజలకు ఇవ్వకుండా పరిపాలన సాగించిన కేసీఆర్ జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తేల్చుకుందాం రా అని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి సవాలు విసిరారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయనతో పాటు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్, యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అడ్డం సంజీవరెడ్డిలతో ఏర్పాటుచేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ లక్ష సాధన కోసం కృషి చేస్తున్నామని వివరించారు. నాలుగు నెలల్లోనే కాంగ్రెస్ ప్రతిష్ట ప్రజల్లో దిగ దిగజార్చుతున్నదని బీఆర్ఎస్ నాయకులు విమర్శించడం వారి అవివేకానికి నిదర్శమన్నారు. అసెంబ్లీ ఎన్నికలు ముగిసి నాలుగు నెలలు కావస్తున్న అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుని ఎన్నుకోలేని దీనస్థితిలో బీఆర్ఎస్ పార్టీ కొట్టు మిట్టాడుతుందని వెంకటరెడ్డి విమర్శించారు. ప్రతిపక్ష నాయకుడు హోదా కొడుకు కేటీఆర్ కు ఇస్తే అల్లుడు హరీష్ రావు వేరే కుంపటి పెట్టుకునే అవకాశం ఉందని అందుకోసమే బీఆర్ఎస్ పార్టీ దయనీయ స్థితిలో కొట్టుమిట్టాడుతుందని నిశితంగా విమర్శించారు. కెసిఆర్ అల్లుడు హరీష్ రావు పార్టీలో కీలక పాత్ర పోషిస్తున్న నాయకుడని, అతను భారతీయ జనతా పార్టీ అగ్ర నాయకత్వంతో రహస్య సమాలోచనలు జరుగుతున్న సమాచారం తమ వద్ద ఉన్నదని, సమయం వచ్చినప్పుడు బయటపెడతానని ఆయన హెచ్చరించారు. కెసిఆర్ అసెంబ్లీ కొచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు తెలుసుకో, ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ట పెరుగుతుందా! బీఆర్ఎస్ ప్రతిష్ట రోజురోజుకు దిగజారుతుందా! తెలిసిపోతుందని కోమటిరెడ్డి వెంకటరెడ్డి సవాలు విసిరారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంతో కాంగ్రెస్ పార్టీ తమ హక్కుల సాధన కోసం పోరాటాలు నిర్వహిస్తూనే ఉంటుందన్నారు. మోడీ తన జేబు నుండి రాష్ట్రాలకు డబ్బు ఇస్తున్నాడా... దేశంలోని ఆయా రాష్ట్రాల నుండి పన్నుల రూపంలో కేంద్రానికి చెల్లిస్తున్న డబ్బులే తిరిగి రాష్ట్రాలకు ఇవ్వాల్సిన బాధ్యత కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అని ఆయన గుర్తు చేశారు. తాము గతంలో ప్రతిపక్ష పాత్ర పోషించే సమయాననో ఎల్ఆర్ఎస్ విషయంపై కేసిఆర్ అన్నమాట వాస్తవమేనని ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వంలో రాగానే ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న తీరుతో బీఆర్ఎస్ ఉక్కిరిబిక్కిరవుతుంది. తమ కూతురు లిక్కర్ కేసులో పాలుపంచుకొని కోట్ల చుట్టు తిరుగుతున్న విషయం మర్చిపోయారా అని ఎద్దవా చేశారు. కెసిఆర్ తొందర ఎందుకు ముందుంది ముసల్ల పండుగని ఆయన హెచ్చరించారు. త్రిబుల్ ఆర్ రోడ్ల నిర్మాణం జరిగితే తెలంగాణ రాష్ట్ర రూపురేఖలు మారుతాయని ఆయన ఆశాభావం వ్యక్తపరిచారు. త్రిబుల్ ఆర్ పై అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ రాయగిరి ప్రాంత ప్రజలు గతంలో వైటిడిఏ కు, నేషనల్ హైవే రోడ్డు నిర్మాణం కోసం, ఇతరేతర ప్రభుత్వ అవసరాల కోసం భూములిచ్చిందని ఆయన గుర్తు చేస్తూ, త్రిబుల్ ఆర్ రోడ్డు నిర్మాణం కోసం ఈ ప్రాంతంలో కలిగి ఉన్న భూములు విలువైన వని, రైతులకు ఇబ్బందులు కలగకుండా అవసరమున్నచోట త్రిబుల్ ఆర్ రోడ్డు నిర్మాణం లో మార్పులు చేర్పులు చేసుకుంటూ భూములు కోల్పోతున్న రైతాంగానికి అన్ని విధాల ఆదుకుంటామని మంత్రి వివరించారు. ప్రతి నియోజకవర్గానికి 30కోట్లు చొప్పున రాష్ట్రవ్యాప్తంగా రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో పనులు చేపట్టేందుకు కోట్లది రూపాయలతో టెండర్లు పిలిచామని మంత్రి వివరించారు. బసవపురం ఆర్ అండ్ ఆర్ సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్ల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయనున్నామన్నారు. తమ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా రోడ్ల పనులు చేపట్టేందుకు రూ.1150 కోట్లతో టెండర్లు పిలిచామని మంత్రి వివరించారు. రాయగిరి బ్రిడ్జి రోడ్డు పనులు త్వరగా పూర్తి చేసేందుకు ఆదేశాలు జారీ చేశామన్నారు. అసెంబ్లీకి రాకుండా కేసీఆర్ ను రాష్ట్ర ప్రజలు ఎక్కడ తరిమికొడతారో అన్న భయంతో ఆయన నల్లగొండలో బిఆర్ఎస్ బహిరంగ సభ పెట్టి అభాసుపాలయ్యాడని మంత్రి విమర్శించాడు. తమ నాయకుడు రాహుల్ భువనగిరి/నల్లగొండ నుండి పోటీ చేయమని తాను లేఖ రాశా భారతదేశ స్వాతంత్రం కోసం సర్వం త్యాగం చేసిన కుటుంబం రాహుల్ గాంధీ కుటుంబమని రాష్ట్ర క్యాబినెట్ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. దేశవ్యాప్తంగా నెలకొని ఉన్న పరిస్థితులను దేశ ప్రజలు గమనిస్తున్నారని, జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో ఇండియా కూటమి విజయం సాధిస్తుందని, అనంతరం దేశంలోనే తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్ రాష్ట్రంగా పేరు ప్రఖ్యాతులు సాధించనున్నదని కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆశాభహ వ్యక్తపరిచారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 13 ఎంపీ స్థానాలను గెలుచుకోబోతున్నదని వివరించారు. ఎన్నికలవేళ కెసిఆర్ నమ్ముకున్న నాయకులే పార్టీని విడిచి ప్రజల్లో పెరుగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టను చూసి తమ పార్టీలో చేరుతున్న విషయం కేసీఆర్ మరువరాదని అండ్ హెచ్చరించారు. ఎన్నికల అనంతరం టిఆర్ఎస్ పార్టీ ఖాళీ అవుతుందని జోస్యం చెప్పారు. ఈ సమావేశంలో ఆలేరు మోత్కూర్ మున్సిపాలిటీ చైర్మన్లు, పార్టీ నాయకులు టైటిల్ పాల్గొన్నారు. భువనగిరి పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు ఎవరు పాల్గొనడం పోవడం గమనార్హం.

TIMES OF VARTHA (07-03-24)ff_times of varha main (13-2).qxd 3/7/2024 6:03 AM Page 2



## చిన్నమండవలో సీసీ రోడ్డుకు శంకుస్థాపన



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

చింతకాని మండలం చిన్న మండవ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కద్వారా మంజూరైన రూ.9 లక్షల ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్ నిధులతో చింతకాని ఎంపీపీ కోపూరి పూర్ణయ్య,పంచాయతీ సెక్రెటరీ పురుషోత్తం.సీసీ రోడ్లకు శంకుస్థాపన చేయడం జరిగింది. కార్యక్రమంలో చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు, కిసాన్ సెల్ అధ్యక్షుల కొప్పుల గోవిందరావు, నారపోగు కొండలరావు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పచ్చగాని వెంకటరాముల్, సిపిఐ నాయకులు తుపాకుల లక్ష్మీ నారాయణ, చేపల సొసైటీ ప్రెసిడెంట్ తుపాకుల సైదులు, వలపట్ల రమేష్, మొగిలి వెంకటేశ్వర్లు, పచ్చగాని సతీష్, ఆత్మకూరు రవికుమార్, బండి అప్పారావు, అర్వికొట్ల ఏసోబు,చిన్న మండవ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులను అడ్డుకున్న గ్రామస్తులు

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

ఖమ్మం అర్బన్ మండల పరిధిలోని ద్వంశలపురం గ్రామం వద్ద నిర్మిస్తున్న గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులను రామకృష్ణాపురం ద్వంసలపురం గ్రామస్తులు బుధవారం అడ్డుకున్నారు. దంశలపురం వద్ద గ్రీన్ ఫీల్డ్ హైవేకు విజయవాడ ఖమ్మం రోడ్లకు ఎగ్జిట్ పాయింట్ ఇవ్వాలని గత కొంత కాలంగా రామకృష్ణాపురం తదితర గ్రామాల ప్రజలు గ్రీన్ ఫీల్డ్ హైవే అధికారులతో పోరాటానికి దిగారు. ఈ క్రమంలో గ్రీన్ ఫీల్డ్ హైవే అధికారులు నిర్మాణ పనులను తాత్కాలికంగా నిలిపివేశారు. ఈ విషయాన్ని సంబంధిత నిర్వాహకులు నేషనల్ హైవే అథారిటీ అధికారులకు విన్నవించారు. అయినప్పటికీ నేషనల్ హైవే అధికారులు స్థానికుల విన్నపాన్ని పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా నిస్సిగ్గుగా సదరు ప్రాంత ప్రజలకు అన్యాయం చేసే విధంగా బుధవారం నాడు యదేచిగా నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న రామకృష్ణాపురం గ్రామస్తులు కురుగుంట్ల రవీందర్ రెడ్డి, పిన్నెల్లి శ్రీనివాస్, వాకా సీతారాం రెడ్డి నేతృత్వంలో సుమారు వందమంది రామకృష్ణాపురం గ్రామస్తులు గ్రీన్ఫీల్డ్ అయిపోయింది నిర్మాణ పనులను అడ్డుకొని నిరసన తెలిపారు. ఈ విషయాన్ని తెలుసుకున్న గ్రీన్ ఫీల్డ్ అధికారులు గ్రామస్తులకు కలిసి చర్చలు చేసేందుకు ప్రయత్నం చేశారు. అయినప్పటికీ రామకృష్ణాపురం గ్రామస్తులు ఎట్టి పరిస్థితుల్లో తాము ఎగ్జిట్ పాయింట్ ఇచ్చేవరకు నిర్మాణ పనులు చేయనీయమని తేల్చి చెప్పారు. ఎనిమిదో తారీఖు నాడు మహాశివరాత్రి సందర్భంగా ఇక్కడ సమీప గ్రామంలో మహాశివరాత్రి నవరాత్రులను అనంతరం చుట్టుపక్కల అన్ని గ్రామాల ప్రజలతో కూడుకొని భారీ స్థాయిలో ఎటువంటి రాకపోకలు నిర్మాణ పనులు నిర్వహించకుండా పూర్తి స్థాయిలో నిర్మాణ పనులకు ఆటంకం కలిగించే విధంగా తగు చర్యలు తీసుకొని ఉన్నట్లు రామకృష్ణాపురం గ్రామస్తులు స్పష్టంగా చెప్పారు. కోట్లాది రూపాయల విలువైన భూములను అతి తక్కువ ధరలకు తమ గ్రామస్తులు గ్రీన్ ఫీల్డ్ హైవే కోసం దారా దత్తం చేశారని రామకృష్ణాపురం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నాయకులు కురుగుట్ల రవీందర్ రెడ్డి పిన్నెల్లి శ్రీనివాస్ శెట్టి మోహన్ రావు అన్నారు.

తమ గ్రామాల్లో భూములు తీసుకునే క్రమంలో బోనకల్లు రోడ్డుని కలుపుతూ ఎగ్జిట్ పాయింట్ ఇస్తామని గ్రీన్ ఫీల్డ్ హైవే అధికారులు తమకు హామీ ఇచ్చారని ఇప్పుడు ఆ హామీని తుంగలో తొక్కి ఇష్ట రాజ్యాంగ నిర్మాణ పనులు చేపడు తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. బోనకల్ రోడ్డు ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాలను కలుపుతూ అతి తక్కువ కాలం లో గమ్యాలు చేరుకోవడానికి వీలుగా ఉండే మార్గమని ఇక్కడ ఎగ్జిట్ పాయింట్ ఇవ్వకుండా ఉండటం తమ గ్రామస్తులను గ్రీన్ ఫీల్డ్ అవే అధికారులు మోసం చేసినట్లేనని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామస్తుల అవసరాలను గుర్తించి ఇప్పటికైనా గ్రీన్ ఫీల్డ్ హైవే అధికారులు స్పందించి రామ కృష్ణాపురం దామోస్మలాపురం గ్రామాల మధ్య ఎగ్జిట్ పాయింట్ ఇవ్వాలని వారి డిమాండ్ చేశారు. లేని సమక్షంలో ఎట్టి పరిస్థితిలో గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులను అడ్డుకొని తీరుతామని వారి హెచ్చరించారు. ఒకవైపు ప్రజాప్రతినిధుల విజ్ఞప్తులను గ్రామస్తుల విన్నపాలను పట్టించుకోకుండా గ్రీన్ ఫీల్డ్ అవే అధికారులు నియంత పోకడలతో నిర్మాణ పనులను చేపడుతూ ప్రజలకు అన్యాయం చేసే విధంగా చూస్తున్నారని ఈ విషయంలో తాము సహించబోవని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు. త్వరలో గ్రీన్ ఫీల్డ్ లైవ్ అధికారులు ఎగ్జిట్ పాయింట్ పై ఇప్పటికైనా స్పందించి తగు నిర్ణయం తీసుకోకపోతే చుట్టుపక్కల గ్రామాల ప్రజలతో కలిసి భారీ స్థాయిలో రాకపోకలను నిలిపివేయడం కాకుండా గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులను నిలిపివేస్తామని వారు హెచ్చరించారు.

ఇప్పటికే రామకృష్ణాపురం గ్రామ ప్రజలు రామకృష్ణా పురం వద్ద సిక్స్ లైన్ రైల్వే నిర్మాణ పనులు సాగడంతో గ్రామానికి వెళ్లాలంటే అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. అది గాక ఇప్పుడు గ్రీన్ ఫీల్డ్ హైవే ఎగ్జిట్ పాయింట్ కూడా ఇవ్వకపోవడంతో గ్రామస్తులు ఆందోళన చేస్తున్నారు. ఇప్పటికైనా గ్రీన్ ఫీల్డ్ అవే అధికారులు స్పందించి వీలైనంత త్వరగా ఎగ్జిట్ పాయింట్ కు చర్యలు తీసుకోకపోతే తీవ్ర పరిణామాలు ఎదురవుతాయని రామకృష్ణాపురం చుట్టుపక్కల గ్రామాల ప్రజలు హెచ్చరిస్తున్నారు. కాబట్టి ప్రజాప్రతినిధుల విన్నపాలను గ్రామస్తుల విజ్ఞప్తులను దృష్టిలో పెట్టుకొని ధంసలాపురం వద్ద గ్రీన్ ఫీల్డ్ హైవేకు ఎగ్జిట్ పాయింట్ ఇవ్వాలని తదితర గ్రామాల ప్రజలు వెన్నవిస్తున్నారు. తెలంగాణ డిప్యూటీ చీఫ్ మినిస్టర్ మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తుమ్మల నాగేశ్వరావు ఎంపీ నామ నాగేశ్వరరావు చొరవ చూపి గ్రీన్ ఫీల్డ్ హైవే కి ఎగ్జిట్ పాయింటు ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## చిన్నారుల ఉచిత ఫిజియోథెరపీ వైద్య శిబిరం

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



చింతకానిమండల పరిధిలోని ప్రత్యేక అవసరాలు గల (0-18) 18 సంవత్సరాల లోపు వయసు కలిగిన శారీరక దివ్యాంగ చిన్నారులకు, పుట్టుకతో శరీర వైకల్యం గల చిన్నారులకు, పాక్షిక పక్షవాత సమస్య వలన కూర్చోవడంలోను, నడవడంలోనూ నిలబడడంలోనూ, శరీరంలోని కండరాల మధ్య సరియైన సమన్వయం లేకపోవడం వల్ల, తన పనులు తాను చేసుకోవడంలో ఇబ్బంది పడే చిన్నారులకు ఉచితంగా, తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్ష అభియాన్ వారి సహాయ సహకారంతో లచ్చగూడెం గ్రామంలోని హై స్కూల్ ప్రాంగణంలోని భవిత కేంద్రంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అవసరాలు గల బాల బాలికలు వారి తల్లిదండ్రులతో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపీ వైద్యురాలు డాక్టర్ జీ .వసంత, మండల దివ్యాంగ చిన్నారుల సమన్వయకర్తలు కవికొండల శ్రీనివాస్ కృష్ణారావు, ఐ ఈ ఆర్ పి, భూక్యాదస్లి , కేర్ గివర్, ఏ, లలిత కుమారి, అంగన్వాడి ఆయా లచ్చమ్మ పాల్గొన్నారు.

## మూడు దశాబ్దాలు గడిచినా ఈ రోడ్డుకు మోక్షం లేనట్టేనా!

టైమ్స్ ఆఫ్ వార్త - మోతె



కోదాడ మోతె బుధవారం మూడు దశాబ్దాలు గడిచినా ఈ రోడ్డుకు మోక్షం లేనట్లు కనబడుతున్నది.మండల పరిధిలోని రాఘవ పురం గ్రామం నుంచి మునగాల మండలం సీతా నాగారం గ్రామం కు వెళ్ళే మట్టి రోడ్డు కు సుమారు ముప్పది యేండ్లు గడుస్తున్నప్పటికి ఎలాంటి అభివృద్ధికి నోచుకోవడం లేదని రెండు గ్రామాల ప్రజలు చర్చించు కొంటున్నారు రెండు గ్రామాల మద్యన సుమారు నాలుగు కిలోమీటర్లు దూరం ఉ ఒడటం తో నిత్యం రాక పోకల కు ఇబ్బందులు పడుతున్నారని పలువురు తెలిపారు మండలం లోని వివిధ పార్టీల కు చెందిన మండల స్థాయి నాయకులు అధికారులు ఎందరో మారిన ఆ రోడ్డుకు ఇరువైపులా కంప చెట్లు పెరిగి రాక పోకలకు అంతరాయం కలుగుతుందని ఇప్పటికే కంకర పరిచిన రోడ్డు వాహన దారులకు కచర రోడ్డు పై ప్రయాణం తో అవస్థలు పడుతున్నారని తెలిపారు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అయ్యి పది సంత్సరాలపాటు ఏ ఒక్క అధికారి ప్రజా ప్రతినిధి చూపు ఆ రోడ్డు పై పడక పొవడం తో ప్రజల పైన ప్రజా అవసరాల పైన ఏమాత్రం శ్రద్ద లేని తీరుకు అధికార్ల అవగాహన రాజకీయ నాయకులు తీరు ఈ రోడ్డు పరిస్థితి మనకు అర్థం అవుతుందని చెప్పవచ్చు ను



మా గ్రామానికి మునగాల మండలం సీతా నాగారం గ్రామం మధ్య దూరం సుమారుగా నాలుగు కిలో మీటర్లు ఉండటంతో రోడ్డు మార్గం సక్రమంగా లేదని ఎన్ని సార్లు అధికారులకు కోదాడ శాసన సభ్యులు గా ఉన్న గతం లో ఉన్న వారికి విన్న వించిన ఏ ఒక్కరు పట్టించుకోవడం లేదని ఏ అవసరం నిమిత్తం కోదాడ కు వెళ్లాల్సి వచ్చిన చుట్టూ తిరిగి సుమారు గా నలభై కిలోమీటర్లు దూరంలో వెళ్ళాలని .రావడం పొవడం సుమారు యాభై కిలమీటర్ల వస్తుందని మా రెండు గ్రామాల ప్రజలకు రహదారి సమస్యలు లేకుండా ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి కలుగ జేసుకొని ముప్పై సంత్సరాలుగా లేని మా రెండు గ్రామాల ప్రజలు కు మహర్ధశ కల్పించాలని కోరారు.

**వివరణ**

**మట్టిపల్లి రాం మల్లు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు**

## పల్లె దవాఖానని ఆకస్మిక తనిఖీ
## చింతకాని ఎంపీపీ కోపూరి పూర్ణయ్య



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

మండల పరిధిలోని చిన్నమండవ గ్రామంలో నూతనంగా నిర్మించిన పల్లె దవాఖానని ఆకస్మిక తనిఖీ చేసిన చింతకాని ఎంపీపీ కోపూరి పూర్ణయ్య. వారితో పాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు కొప్పుల గోవిందరావు, నారపోగు కొండలరావు ,పరచగాని సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి అభివృద్ధిలో అధికారులది కీలక పాత్ర

- కార్మికులను చైతన్యపర్చండి
- సింగరేణిని అగ్రస్థానంలో నిలపండి
- అధికారుల సంఘం నాయకులకు సిఎండి బలరాం పిలుపు



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి అభివృద్ధిలో కార్మికులతో పాటు అధికారులది అత్యంత కీలకమైన పాత్ర అని, సంస్థ స్థితిగతులను కార్మికులకు వివరిస్తూ, సంస్థ పురోభివృద్ధికి మరింత అంకితభావంతో పని చేయాలని సింగరేణి సంస్థ చైర్మన్,మేనేజింగ్ డైరెక్టర్(సిఎండి) ఎన్ బలరామ్ సింగరేణి అధికారులను కోరారు. హైదరాబాద్ సింగరేణి భవన్లో బుధవారం సింగరేణి వ్యాప్త కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (సిఎంఓఏఐ) నాయకులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముందుగా కంపెనీ ఉత్పత్తి వ్యయం, బొగ్గు అమ్మకం, ప్రస్తుతం కంపెనీ ఎదుర్కొంటున్న ఆర్థిక పరిస్థితులు తదితర అంశాలను వారికి కూలంకషంగా వివరించారు. నేటి పోటీ మార్కెట్లో సింగరేణి నిలదొక్కుకోవాలంటే ఉత్పాదకత మరింత పెరగాలని, దీనికోసం ప్రతి అధికారి, కార్మికుడు పూర్తి పని గంటలు సద్వినియోగం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా అధికారులు ఉద్యోగులను చైతన్య పరుస్తూ ముందుకు నడపాలని సూచించారు.సంస్థను అభివృద్ధి పథంలో నడపాలంటే ఇంకా చేపట్టాల్సిన నిర్మాణాత్మక చర్యలు సూచించాలని అధికారులు కోరారు. కంపెనీకి సంబంధించిన అన్ని విషయాలు ప్రతి కార్మికుడికి తెలియాలన్న ఉద్దేశంతో మల్టీ డిపార్ట్మెంట్ టీమ్ లను ఏర్పాటు చేసి, ప్రతి గని కి పంపిస్తున్నామని, వీటిని మరింత విస్తృత పరచాల్సిన అవసరం ఉందన్నారు. కంపెనీని లాభదాయకంగా నడిపిస్తే కార్మికులతో పాటు అధికారులకు సైతం తగిన విధంగా ప్రోత్సాహకాలు ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈసందర్భంగా సంఘం నూతన అధ్యక్షుడు లక్ష్మీపతి గౌడ్, ప్రధాన కార్యదర్శి పెద్ది నరసింహులు సారధ్యంలో 12 ఏరియాలో అధికారుల సంఘం కమిటీల నాయకులు సిఎండి బలరాం ను ఘనంగా సన్మానించారు. అనంతరం సంఘం అధ్యక్షుడు లక్ష్మీపతి గౌడ్ మాట్లాడుతూ సింగరేణి సంస్థలో ముఖ్యమైన మూడు డైరెక్టర్ పోస్టులలో పని చేసిన అపార అనుభవంతోపాటు కార్మికులతో కలిసిపోయి, వారి కష్టసుఖాలు తెలిసిన వ్యక్తిగా ఉన్న ఎన్ బలరామ్ ను సంస్థ సిఎండి గా రాష్ట్ర ప్రభుత్వం నియమించడం ఎంతో హర్షించదగిన విషయమన్నారు. ఆయన సారథ్యంలో కంపెనీ మరెంతగానో అభివృద్ధి చెంది, దేశంలో అగ్రస్థానంలో నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా సంస్థ కోసం 24 గంటలు పని చేసే అధికారులకు సైతం తగిన ప్రోత్సాహం కల్పించాలని కోరారు. అధికారులకు ఉచిత ల్యాప్ టాప్ లు అందజేయాలని, ఉన్నత చదువులు చదివే అధికారుల పిల్లలకు కార్మికులకు మాదిరిగానే ఫీజ్ రియంబర్స్మెంట్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈసందర్భంగా సిఎండి బలరాం స్పందిస్తూ ఈ అంశాలను పరిశీలించి, తగునిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేషన్ జిఎం ఎం సురేష్, సిఎంఓఏఐ సింగరేణి స్థాయి ఉపాధ్యక్షుడు పొనుగోటి శ్రీనివాస్, పి రాజీవ్ కుమార్, సహాయ కార్యదర్శులు ఆర్ కిరణ్ రాజ్ కుమార్, సిహెచ్ రాజగోపాల్, కోశాధికారి ఇ నరేష్, సహాయ కార్యదర్శి బి రాజగోపాల్ అన్ని ఏరియాలోని సిఎం ఓఏఐ అధ్యక్ష, కార్యదర్శులు నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## బిఆర్యస్ అధ్యక్షులుగా కుక్క బిక్షం

టైమ్స్ ఆఫ్ వార్త - మోతె



కోదాడ మోతె బి అర్ యస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులుగా కుక్క బిక్షం ను యూత్ అధ్యక్షులు గా పాల్వాయి శ్రీ శైలం యస్సీ సెల్ అధ్యక్షులు గా గట్టి గుండ్ల వెంకన్న లను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. బుధవారం మండల పరిధిలోని తుమ్మ గూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్య కర్తల సమావేశం లో భారత రాష్ట్ర సమితి పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడుని గ్రామ మాజీ సర్పంచ్ కొడకండ్ల నర్సిరెడ్డి సమక్షంలో పార్టీ సీనియర్ నాయకులైన కుక్క బిక్షం ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఎన్నిక అనంతరం నూతన అధ్యక్షులైన కుక్క బిక్షం మాట్లాడుతూ గ్రామంలో పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్తను కలుపుకొని అధిష్టానం తీసుకునే ప్రతి నిర్ణయానికి కట్టుబడి తోటి నాయకులకు అందుబాటులో ఉంటూ ఎల్లవేళలా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ కొడకండ్ల నర్సిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ఉప్పమ్మ రామచంద్రు, సీనియర్ నాయకులు నల్లు ఉపేందర్ రెడ్డి, కొడకండ్ల నాగేశ్వర్ రెడ్డి, నల్లు మధుసూదన్ రెడ్డి, వెంకట్రావు, కొడకండ్ల వెంకట్ రెడ్డి, శ్రీనయ్యా , పాల్వాయి శ్రీను. ఉప్పయ్య, మామిడి వెంకన్న, మాదగాని శీను, దుంపటి రామచంద్రు, కంపాటి వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## నూతన సిఐ,ఎస్ఐలను సన్మానించిన బిఆర్ఎస్ నేతలు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:




మందమర్రి సర్కిల్ నూతన సిఐ గా కే శశిధర్ రెడ్డి, పట్టణ నూతన ఎస్ఐ గా ఎస్ రాజశేఖర్ లు బాధ్యతలు స్వీకరించిన వారి ఇరువురని బుధవారం పట్టణ పోలీస్ స్టేషన్లో పట్టణ బిఆర్ఎస్ నేతలు వారిని మర్యాద పూర్వకంగా కలిసి, శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జె రవీందర్, టిబిజికెఎస్ నాయకులు మేడిపల్లి సంపత్, ఓ రాజశేఖర్, నాయకులు బండారి సూరిబాబు,మద్ది శంకర్, బోరిగం వెంకటేష్,ఎండి అబ్బాస్,మేడిపల్లి మల్లేష్,తోట సురేందర్,పల్లె నర్సింహులు, బర్ల సదానందం,తొగరి వెంకన్న, సీపెల్లి సాగర్,సీనియర్ నాయకులు, వార్డ్ అధ్యక్షులు, యువజన, విద్యార్థి, సోషల్ మీడియా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం, 07-03-2024


# కాసుల వేటను ప్రారంభించిన కాంగ్రెస్ ప్రభుత్వం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:



కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండు నెలల్లోనే ఎల్అర్ఎస్ రెగ్యులరైజేషన్ హామీకి మంగళం పాడి,రాష్ట్ర ప్రజలపైన 20వేల కోట్ల రూపాయల భారం మోపేలా, ఎల్ఆర్ఎస్ కార్యక్రమాన్ని వేగవంతం చేస్తూ కాసుల వేటను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిందని బిఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయానికి నిరసనగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ల పిలుపు మేరకు బిఆర్ఎస్ శ్రేణులు బుధవారం చెన్నూర్ నియోజకవర్గ కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ఎన్నికల్లో గెలవడం కోసం అడ్డగోలుగా హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మార్చడం కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారిందని ఆరోపించారు.420 గ్యారంటీలు ఇచ్చి కేవలం ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తుందన్నారు.గతంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు అనేక అంశాల పైన అడ్డగోలుగా మాట్లాడిన కాంగ్రెస్ పార్టీ నేడు అధికారంలోకి రాగానే నాలిక మడత పెడుతుందని,ఇందుకు తాజా ఉదాహరణ లేఔట్ రెగ్యులరైజేషన్ స్కీం అని తెలిపారు.ఈ స్కీమ్ అమలుపై గతంలో కాంగ్రెస్ ఉచితంగా అమలు చేయాలని డిమాండ్ చేసి,నేడు కోట్ల రూపాయల ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఎల్ఆర్ఎస్ స్కీంతో ప్రజలు దాచుకున్న సొమ్మును కాంగ్రెస్ సర్కారు నిలువునా దోచుకోవడం,పేదల చెమట పైసలను ప్రభుత్వం కొల్లగొట్టడమే అవుతుందని తీవ్ర స్థాయిలో ద్వజమెత్తారు.ప్రజల నుంచి 20 వేల కోట్లను గంపగుత్తగా దోచుకోవడానికే రేవంత్ సర్కార్ వేసిన ఎత్తుగడే ఎల్ఆర్ఎస్ అని ఆరోపించారు.గతంలో కాంగ్రెస్ పార్టీ నేత ఉత్తమ్ కుమార్ రెడ్డి తాము అధికారంలోకి వస్తే ను ఉచితంగా అమలు చేస్తామని చెప్పిన మాటలు ఉత్త మాటలే తేలిపోయిందని ఎద్దేవా చేశారు.అదేవిధంగా ఎల్ఆర్ఎస్ రద్దు చేస్తామని మల్లు భట్టి విక్రమార్క చెప్పిన మాటలు వట్టి మాటలని అర్థమైపోయిందని,న్యాయపోరాటం చేస్తామన్న కోమటిరెడ్డి మాటలు కోతలుగానే మిగిలిపోయాయని వ్యంగాస్త్రాలూ సంధించారు.జీరో కరెంట్ బిల్లు అని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ పెద్దలు మరి జీరో ఎల్ఆర్ఎస్ మాటెందుకు తప్పారో తెలపాలన్నారు.మాట తప్పడం కాంగ్రెస్ కు పుట్టుకతో తెలిసిన విద్య అని విమర్శించారు.డిసెంబర్ 9న రైతులకు 2 లక్షల రుణమాఫీ, 15 వేల రైతు భరోసా అధికారంలోకి రాగానే 2 లక్షల ఉద్యోగాలన్నారని గుర్తు చేశారు.కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎల్ఆర్ఎస్ అనేది ప్రజలకు ఏమాత్రం లబ్ది చేకూర్చేందుకు ఉద్దేశించింది కాదు అని,కేవలం ప్రభుత్వ ఖజానాను నింపుకోవడానికి మాత్రమే ప్రభుత్వం ఈ స్కీంని ప్రవేశపెడుతుందని అడ్డగోలుగా మాట్లాడిందని,స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి, కాంగ్రెస్ పార్టీ హామీని పక్కనపెట్టి ఎల్ఆర్ఎస్ చార్జీలను వేగంగా వసూలు అయ్యేలా కార్యాచరణ చేపట్టాలని అధికారులకు ఆదేశించారన్నారు. ఎల్ఆర్ఎస్ పథకానికి దరఖాస్తు చేసిన 25.44 లక్షల మందికి ఉచితంగా రెగ్యులరైజేషన్ చేస్తామని దొంగ మాటలను కాంగ్రెస్ చెప్పి, నేడు వారి నుంచి ఎల్ఆర్ఎస్ చార్జీలను ముక్కు పిండి వసూలు చేసేందుకు నిర్ణయం తీసుకుందని ఆరోపించారు. ప్రతిపక్షంలో ఒకలా,ప్రభుత్వంలోకి రాగానే మరోలా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ తీరును ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డిసిపితో సమావేశమైన ఏరియా జిఎం

టైమ్స్ అఫ్ వార్త, మందమర్రి:



మంచిర్యాల డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (డిసిపి) గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అశోక్ కుమార్ ఐపీఎస్ ను బుధవారం మంచిర్యాల పట్టణంలోని డీసీపీ కార్యాలయంలో సింగరేణి ఏరియా జిఎం ఏ మనోహర్ ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి, మొక్కను బహుకరించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పలు అంశాలపై ఆయనతో చర్చించారు.

## పలు శుభకార్యాలయల్లో పాల్గొన్న టిపిసిసి సభ్యులు కాసుల బాలరాజు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గంలోని పలు శుభకార్యాలయాల్లో పాల్గొన్న టిపిసిసి సభ్యులు, బాన్సువాడ నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసుల బాలరాజు. ఆయన వెంట కోటగిరి ఎంపీటీసీ కొట్ట మనోహర్ ,రుద్రూర్ మండల అధ్యక్షులు రణంపల్లి అరుణ్ ,నగేష్, చీకట్పల్లి రవి, మహబూబ్, మైనార్టీ అధ్యక్షులు మక్దుమ్,నితిన్ పటేల్, సయ్యద్ ముల్తానీ అక్బర్ నగర్ ప్రసాద్, ఇమ్రాన్, తోపాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలున్నారు .

## మాట నిలబెట్టుకున్న మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లంలో గత 20 రోజుల క్రింద జిల్లా పరిషత్ హై స్కూల్ ని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి సందర్శించడం జరిగింది. స్కూల్లో టాయిలెట్స్, బాత్రూం లేవని స్కూల్ పిల్లలు, హెచ్ఎం, గ్రామ నాయకులు, ఏనుగు రవీందర్ రెడ్డి కి విన్నవించగా తక్షణమే స్పందించి 10 లక్షల రూపాయలుటాయిలెట్స్ , బాత్రూంలకు మంజూరి చేయించడం జరిగింది. బుధవారం ముగ్గు వేసి పనులు జిల్లా పరిషత్ హై స్కూల్లో ప్రారంభించడం జరిగింది. అడిగిన వెంటనే నిధులు మంజూరు చేసినందుకు గ్రామస్తులు విద్యార్థిని, విద్యార్థులు, గ్రామ నాయకులు, ప్రజలు ఏనుగు రవీందర్ రెడ్డి కి ప్రత్యేకధన్యవాదాలు, కృతజ్ఞతలు, తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ హెచ్ఎం వెంకటరమణ , కాంగ్రెస్ సీనియర్ నాయకులు జనార్దన్ రెడ్డి, పట్లోళ్ల దేవేందర్ రెడ్డి,ఈవో సాయికుమార్, సునుగురుపెద్ద బసవయ్య, మంద భూమేష్ ,మంద సాయిలు ,మైనార్టీ నాయకులు, హైమద్ ,మహబూబ్ ,కమ్మరినర్సింలు ,మద్దెలచెరువు గంగారం ,ఎర్రదత్తు ,గడ్డి సాయిలు ,షబ్బీర్ ,పోతరాజులింగం ,గౌరారంపోచయ్య ,ఏడే రాజారాం,గ్రామప్రజలు,తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ఉత్తునూరులో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

సదాశివనగర్ మండలం ఉత్తునూర్ గ్రామంలో బుధవారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే 10 లక్షల అభివృద్ధి నిధులతో బీసీ కాలనీలో సిసి రోడ్లు ప్రారంభించారు. రోడ్డు బాగోలేదని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి సీసీ రోడ్డు నిధులు మంజూరు చేయడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. చాలా సంవత్సరాలుగా ఉన్న ఈ రోడ్డు సమస్యను తీర్చినందుకు ఎమ్మెల్యేకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గైని రాజయ్య, అరిగే గణేష్, మొగుళ్ళ శ్రీనివాస్ గౌడ్, సుంకరి గంగాధర్, వాగుమరి సంగారావు, కొత్తగొల్ల గంగారం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మూడు ప్రభుత్వఉద్యోగాలు సాధించిన ఉవకునికి సన్మానం


టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్



మాక్లూర్ మండల గుంజలి గ్రామానికి చెందిన యువకుడు, ఇటీవల 3 ఉద్యోగాలకుఎంపికైన సంగతి తెలిసిందే. ఇటీవల విడుదలచేసిన గురుకుల అధ్యాపకపోటి పరీక్షల్లో సాత శేఖర్, అనేయువకుడు 3 ఉద్యోగాలకు ఎంపికయ్యారు. అతనిని నేడు ప్రభుత్వ పాఠశాల ఆవరణలో యువకులు, ఆయన స్నేహితులు, గ్రామస్తులు, పాంశాల సబ్బంది పూలమాలల తో, షాలు కప్పి ఘనంగా సన్మానించారు.సాతశేఖర్ తల్లీ పాలెమ్మ,తండ్రి రాజన్న వ్యవసాయకూలీలుగా పని చేస్తుంటారు. ఈయన ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయునిగా కొనసాగుతూ, ఈ ఘనత సాధించారు. ఈ సందర్భముగా సన్మానం కర్తలు మాట్లాడుతూ, ప్రభుత్వాద్యోగాలకు విపరీతమైన పోటీయున్న ఈ రోజుల్లో, 3 ఉద్యోగాలకు సాత శేఖర్ ఎంపికవ్వడం చిన్న విషయం కాదని, ఈ ఎంపిక గ్రామానికి, యువతకు ఆదర్శమని అన్నారు. కార్యక్రమములో గోపు రంజిత్, సుధాకర్, రాజు, శ్రీనివాస్, గుణవర్ధన్, హరీష్, ప్రశాంత్, మహేష్ ప్రసాద్, గ్రామస్తులు, జిల్లారిషద్ పాఠశాల సిబ్బంది, విద్యార్థులుయున్నారు.

## బాన్సువాడ పట్టణంలో 10% ల్యాండ్ కబ్జాలు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ పట్టణంలోని అందుట్లమూరి దగ్గర మున్సిపాలిటీ పరిధిలో బాన్సువాడ పట్టణంలో 10% ల్యాండ్లు కబ్జాలకు గురవుతున్నాయి. మున్సిపాలిటీ పరిధిలోని గవర్నమెంట్ స్థలాలు విచ్చలవిడిగా కబ్జాలకు పాల్పడుతున్న పట్టించుకోని మున్సిపల్ శాఖ అధికారులు 10% ల్యాండ్ లు కాపాడాలని బాన్సువాడ మున్సిపాలిటీ ప్రజలు కోరుతున్నారు.

## సోమలింగేశ్వర ఆలయ ప్రాంగణంలో ఎన్.ఎస్.ఎస్. విద్యార్థుల స్వచ్ఛభారత్ మహోత్సవం



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లాబాద్ మండలం దుర్గి గ్రామ శివారులో గల సోమలింగేశ్వర ఆలయ ప్రాంగణంలో ఎన్.ఎస్.ఎస్. శీతాకాల ప్రత్యేక శిబిరంలో భాగంగా బుధవారం ఎస్. ఆర్. ఎన్. కె. ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు స్వచ్ఛభారత్ మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు సోమలింగేశ్వర ఆలయంలో చెత్త ఊడ్చి శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గంగాధర్, ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనివాస్, సీనియర్ అధ్యాపకులు వెంకట్రావు దీక్షితులు, శ్యామల, యోగేష్, తదితరులు, పాల్గొన్నారు.

## సాగర్ నీటిని విడుదల చేయించిన ఎమ్మెల్యే పోచారం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



నిజం సాగర్ ఆయకట్టు రైతాంగ సంక్షేమం కోసం నిజం సాగర్ ప్రాజెక్టు నుండి బుధవారం సాయంత్రం నీటిని విడుదల చేస్తున్నారని మాజీ స్పీకర్, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షెడ్యూల్ ప్రకారం నీటి విడుదల ఈనెల 10న ఉన్నప్పటికీ నియోజకవర్గంలో రైతుల పంట పొలాలు ఎండిపోతున్నాయని, రైతుల కోరిక మేరకు నీటిని విడుదల చేయించినట్లు, ఆయకట్టు రైతులు నీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన రైతులను కోరారు. నిజం సాగర్ ఆయకట్టు రైతుల కోరిక మేరకు నీటి విడుదలకు సహకరించిన ప్రభుత్వానికి సంబంధిత అధికార యంత్రం గానికి నిజాంసాగర్ ఆయకట్టు రైతుల పక్షాన ప్రత్యేకంగా కృతజ్ఞతలు, ధన్యవాదాలు, తెలియజేశారు.

## ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలి

టైమ్స్ అఫ్ వార్త, మందమర్రి:



డీజే,వాటి శబ్దాలతో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి, పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ లు డిజే నిర్వహకులకు సూచించారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో డీజే నిర్వహకులు కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, హృద్రోగులకు, చిన్న పిల్లలకు డిజే శబ్దాలతో ఇబ్బందులు కలుగుతాయని రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో డీజే లపై నిషేధాజ్ఞాలు కొనసాగుతున్న తెలిపారు. ఎన్నికల ప్రచారంలో సైతం డీజే శబ్దాలతో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని, పెళ్లిలో సైతం రాత్రి 10 గంటల తర్వాత డిజెలకు అనుమతులు లేవన్నారు.ఈకార్యక్రమంలో డిజే నిర్వహకులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఫిల్టర్ బెడ్ ద్వారా ప్రజలకు కలుషిత నీటి సరఫరా..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ పట్టణ శివారులోని చింతల్ నాగారం పరిధిలో గల ఫిల్టర్ బెడ్ ద్వారా మున్సిపల్ ఆధ్వర్యంలో పట్టణ ప్రజలకు తాగునీరు సర్పరు జరుగుతుంది. ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాల్సిన అధికారులు పట్టిన నీటిని సరఫరా చేయడంతో ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని పట్టణ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఫిల్టర్ బెడ్ నిర్వాణ పై సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా మంచినీరు సక్రమంగా అందడం లేదు. కలుషిత అనేది తాగడం ద్వారా సీజనల్ వ్యాధులతో పాటు అంటు వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పాకూరు పట్టణ నీటిని ఫిల్టర్ బెడ్ నుండి తొలగించి శుద్ధమైన జలాన్ని ప్రజలకు అందించి ఆరోగ్యాలను కాపాడాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## మండల విద్యాధికారి పి. నాగేశ్వరరావుకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన శ్రేయోభిలాషులు



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ మండల విద్యాధికారి పొట్లపింజర నాగేశ్వరరావుకి బుధవారం పలువురు శ్రేయోభి లాషులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పిఆర్టీయు ఉపాధ్యాయ సంఘంతో పాటు సహచర ఉపాధ్యాయ బృందం ప్రతినిధులు, శ్రేయోభిలాషులు, అభిమానులు, బంధుమిత్రులు, ఫోన్ ద్వారా, ప్రత్యేకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి మండల విద్యాధికారి పి. నాగేశ్వరరావు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఎల్లవేళల మీ అభిమానం, ఆత్మీయత ఇలాగే కొనసాగాలని ఆయన ఆకాంక్షించారు.

## పల్లె ప్రకృతి వనాన్ని పరిశీలించిన మండల అభివృద్ధి అధికారి సత్యనారాయణ రెడ్డి




టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ మండలం తాడుకోల్ గ్రామంలోని పల్లె ప్రకృతి వనాన్ని బుధవారం బాన్సువాడ మండల అభివృద్ధి అధికారి సత్యనారాయణ రెడ్డి పరిశీలించారు. పల్లె ప్రకృతి వనం నిర్వాహకులకు పలు సూచనలు, సలహాలు, అందించారు. చెట్ల ప్రక్కన వాటి పేర్లు వ్రాసి ఉంచాలని సూచించారు. ఆయన వెంట సంబంధిత అధికారులు, పల్లె ప్రకృతి వరం నిర్వాహకులు, తదితరులు, ఉన్నారు.

## రోడ్ లైన్ల హైవే మార్గంతో నెరవేరునున్న బాన్సువాడ, ఎల్లారెడ్డి, నియోజకవర్గం ప్రజల కల

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



రోడ్డు లైన్ల హైవే మార్గంతో బాన్సువాడ ,ఎల్లారెడ్డి, నియోజకవర్గ ప్రజల చిరకాల కోరిక సహకారం కాబోతుంది. హైదరాబాద్కు హైవే మార్గం కావాలని రెండు నియోజకవర్గ ప్రజలు ఎన్నో ఏళ్లుగా నిరీక్షిస్తున్నారు. హైవే ఏర్పాటుతో సమయంతో పాటు డబ్బు కూడా ఆదావుతుందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఎల్లారెడ్డి- రుద్రూర్ రెండు లైన్ల హైవే మార్గం నిర్మాణానికి ప్రధాని నరేంద్ర మోడీ నిన్న శంకుస్థాపన చేశారు. దీంతో బాన్సువాడ, ఎల్లారెడ్డి, నియోజకవర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
07-03-2024


## ఆర్య సమాజ్ వారి ఆధ్వర్యంలో మహాశివరాత్రి నాడు ద్విశత గాయత్రి పారాయణ యజ్ఞం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడ ఆర్య సమాజ్ వారి ఆధ్వర్యంలో మహర్షి దయానంద సరస్వతి 200 జయంతి ఉత్సవాలు, ఋషి బోధోత్సవం మహాశివరాత్రి సందర్భంగా ద్విశత గాయత్రి మంత్ర పారాయణ యజ్ఞ మహోత్సవాన్ని మహాశివరాత్రి శుక్రవారం నాడు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం వరకు చేపట్టనున్నట్లు బాన్సువాడ ఆర్య సమాజ్ అధ్యక్షుడు గంప నరేష్ కుమార్ గుప్తా బుధవారం ఒక ప్రకటన పేర్కొన్నారు. 41 జంటలతో ప్రత్యేకంగా నిర్వహించే ఈ యజ్ఞ మహోత్సవంలో హిందూ బంధువులందరూ అధిక సంఖ్యలో సకాలంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. యజ్ఞానికి సంబంధించిన పూజా సామాగ్రి ఆర్య సమాజ్ బాన్సువాడ వారి తరఫున ఉచితంగా అందజేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సదవకాశాన్ని బాన్సువాడ పట్టణంలోని హిందూ బంధువులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## శ్రీపోచమ్మ తల్లి ఆలయ ప్రధమ వార్షికోత్సవం

### ముఖ్య అతిధులు గా హాజరై ప్రత్యేక పూజలు చేసిన ఇంచార్జి బండి రమేష్, జీవిఆర్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్పల్లి గ్రామంలోని పోచమ్మ తల్లి ఆలయం ప్రధమ వార్షికోత్సవం సందర్భంగా కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గొట్టిముక్కల వెంకటేశ్వర్ రావు ముఖ్య అతిదు లు గా హాజరై ప్రత్యేకపూజలు నిర్వహించి, పోచమ్మ తల్లి ఆశీర్వాదం వలన ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుదర్శన్ మేకల, కూకట్పల్లి డివిజన్ అధ్యక్షులు మేకల రమేష్, గూడెపు నాగరాజు, మాధవరం రాంచందర్ రావు, నర్సింగరావు, సునీల్ యాదవ్, గోవింద్, నాగార్జున, జ్యోతి, రాజేందర్, అనిల్, భాను, మేఘనాత్, సురేష్, తదితరులు పాల్గొన్నారు...

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని మీనా హాకీ సీనియర్ ఉమెన్ నేషనల్స్‌కు ఎంపిక

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:




ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్ నగర్ లో బీకాం మొదటి సంవత్సరం చదువుతున్న పి.మీనా ఈనెల 14 నుంచి పూణేలో జరగనున్న హాకీ సీనియర్ ఉమెన్ నేషనల్స్ కి తెలంగాణ రాష్ట్రం నుండి ఎంపిక చేయబడింది. హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతూ రంగారెడ్డి జిల్లా నుండి తెలంగాణ రాష్ట్రం తరఫున సీనియర్ ఉమెన్ ప్లేయర్ గా హాకీ టీం కి ఎంపిక కావడం పట్ల కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జోత్స్నప్రభ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ బి. శ్రీనివాస్ రెడ్డి మరియు ఇతర అధ్యాపకులు విద్యార్థిని మీనాకు అభినందనలు తెలియజేశారు. జాతీయస్థాయిలో హాకీ టీంకు ఎంపిక కావడం చాలా ఆనందంగా ఉందని విద్యార్థిని మీనా తెలియజేశారు. అందుకు స్ఫూర్తినిచ్చిన అధ్యాపకులకు, తాతయ్య గట్టయ్యకు, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అధ్యాపకులు డాక్టర్ జాహేదా బేగం, డాక్టర్ శ్రీనివాసరెడ్డి, డాక్టర్ ఎస్ సుబ్రహ్మణ్యం, డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ ఇంతియాజుద్దీన్ ఫారూఖీ, డాక్టర్ రవీందర్, డాక్టర్ ఆవేస్ మోయుద్దిన్, డాక్టర్ సురేష్ రెడ్డి విద్యార్థినికి పదివేలు ఆర్థిక సహాయం అందించారు.

## ఘనంగా దిలీప్ కుమార్ గౌడ్ 60 వ జన్మదిన వేడుకలు

### శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



శేర్లింగంపల్లి నియోజకవర్గం కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని సీనియర్ కాంగ్రెస్ నాయకులు దిలీప్ కుమార్ గౌడ్ 60 వ జన్మదిన వేడుకలు కూకట్ పల్లిలో గల చిత్తరమ్మ ఆలయంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు శేర్లింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్, కూకట్ పల్లి సీనియర్ కాంగ్రెస్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు లు ముఖ్య అతిధులుగా పాల్గొని కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని పలువురు నాయకులు ఆయనకు కేకులు కట్ చేసి, శాలువాతో సత్కరించి, పూలబోకే ను అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ 60 సంవత్సరాల వసంతకాలంలో గుర్తుతెలియని వ్యక్తులకు సహాయం చేసిన వ్యక్తి దిలీప్ కుమార్ గౌడ్ ని ప్రశంసించారు. అలాగే నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో తులతూగాలని ఆ భగవంతున్ని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్క పెంటయ్య, మాజీ కార్పొరేటర్ బాబురావు, బస్వంత్ రాజ్ ముదిరాజ్, ఏకాంత గౌడ్, బాష్పాక యాదగిరి, శివ, విష్ణు, పరశురాం, ఉదయ్, పంతం వెంకటేష్ , యాదగిరి మేస్త్రి, వనం ఆంజనేయులు, కుమార్ యాదవ్, డాన్ వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ మహిళా నాయకురాలు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ధర్నా చౌక్ ఎత్తేసినోళ్లే ధర్నాలా సిగ్గు.. సిగ్గు..

### బిఆర్ఎస్ నేతల తీరు చూస్తుంటే దొంగా... దొంగా... అన్నట్లుంది
### అక్రమ నిర్మాణదారులే ధర్నాలు చేయడం విడ్డూరం
### బిఆర్ఎస్ నేతల ధర్నాలో సీఎం రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తాం..
### కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



ధర్నా చౌక్ ఎత్తేసినోళ్లే ఎల్ఆర్ఎస్‌ల పేరుతో ధర్నాలు చేయడం విడ్డూరంగా ఉందని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి విమర్శించారు. ఉచితంగా ఎల్ఆర్ఎస్ చేయాలని బిఆర్ఎస్ పార్టీ పిలుపుమేరకు బుధవారం కూకట్పల్లి జోనల్ కమిషనర్ కార్యాలయం వద్ద నిర్వహించిన ధర్నాలో అక్రమ నిర్మాణాలు ప్రోత్సహించేవారు, నిర్మాణాల వద్ద డబ్బులు వసూలు చేసే వారే ధర్నా చేయడం దురదృష్టకరమన్నారు. ధర్నా చౌక్ ఎత్తేసి ధర్నాలనే నిషేధించిన బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారం కోల్పోవడంతో ధర్నా చేస్తుంటే ప్రజలు పెదవి విరుస్తున్నారని, విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం వస్తే ధర్నాలు ఉండవు అన్న టిఆర్ఎస్ అధినేత కేసీఆర్ తెలంగాణ వచ్చి టిఆర్ఎస్ ప్రభుత్వం రాగానే ధర్నా చౌక్ తొలగించి ధర్నాలను నిషేధించింది. నిరసన తెలిపే వాళ్లపై అక్రమ కేసులు పెట్టి నిర్బంధాలను కొనసాగించింది గత ప్రభుత్వం. కెసిఆర్ ముఖ్యమంత్రి కాగానే తమది ఫక్తు రాజకీయ పార్టీ అంటూ ఇతర పార్టీ నేతలను బిఆర్ఎస్ లోకి తీసుకొని ఉద్యమకారులను అణచివేశారు. అయితే ఒక్కసారిగా పరాజయ పాలు కావడంతో బిఆర్ఎస్ పార్టీ ఎల్ఆర్ఎస్ ఉచితంగా చేయాలని కొత్త పాట అందుకొని ధర్నాలకు పిలుపునిచ్చిందని, టిఆర్ఎస్ నేతల ధర్నా సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచితంగా విమర్శలు చేస్తూ నినాదాలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. నిరసనలు ఎవరిని కించపరిచే విధంగా ఉండకూడదని ఈ సందర్భంగా శేరి సతీష్ రెడ్డి తెలిపారు..

# బాలానగర్ కార్పొరేటర్ అక్రమ నిర్మాణంపై జోనల్ కమిషనర్ చర్యలు ఎందుకు తీసుకోవట్లేదు!?

### అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోకపోతే తొందర్లోనే హైకోర్టును ఆశ్రమిస్తాము... :యుగంధర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ కార్పొరేటర్ ఆయన అనుచరులకు చెందిన అక్రమ నిర్మాణాలపై పదుల సంఖ్యలో ఫిర్యాదులు అందుతున్న చర్యలకు కూకట్ పల్లి జీహెచ్ ఏం సి అధికారులు ఎందుకు జంకుతున్నారో అర్థం కావట్లేదు.! ఇటీవల బాలానగర్ కార్పొరేటర్ అక్రమ నిర్మాణం పై కూకట్ పల్లి కాంగ్రెస్ ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి ఫిర్యాదు చెయ్యడం జరిగింది.దీనిపై స్పందించిన టౌన్ ప్లానింగ్ అధికారులు,డిప్యూటీ కమిషనర్ నోటీసులు,షోకాస్ నోటీసులు, స్పీకింగ్ ఆర్డర్స్ ఇచ్చిన కార్పొరేటర్ జవాబు ఇచ్చిన దాఖలాలు లేవు.దీనితో యూసీ నెంబర్ :1093/టీపీఎస్ /సి -24/కేపీజడ్ /జీహెచ్ ఏం సి సంబంధిత డేమోలేషన్ నోడల్ అధికారి రమేష్ కి ఉత్తర్వులు అందడం జరిగింది. అప్పటినుండి నోడల్ అధికారులు, జీహెచ్ ఏం సి అధికారులు పరోక్షంగా కార్పొరేటర్ కు సహాయ సహకారాలు అందిస్తున్నారని అనిపిస్తుంది.చివరికి జడ్ సీ ని ఎన్నిసార్లు కలిసి నేరుగా ఫిర్యాదు చేసిన,ఆర్డర్స్ ఇచ్చిన అధికారులు అమలు పరచట్లేరు. కార్పొరేటర్ అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోకపోతే తొందర్లోనే హైకోర్టును ఆశ్రమిస్తామని యుగంధర్ రెడ్డి చెప్పుకొచ్చారు...



## నూతన రెస్టారెంట్ మీ పల్లె రుచులును ప్రారంభించిన వడ్డేపల్లి రాజేశ్వర్ రావు..

### వినియోగదారులకు నాణ్యమైన ఆహారం అందించి వారి మన్నలను పొందాలి మీ వ్యాపారం బాగుండాలి : రాజేశ్వర్ రావు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజకవర్గం కేపీహెచ్ బి కాలనీలో బుధవారం చింతలపల్లి అక్షయ్ ప్రారంభించిన నూతన రెస్టారెంట్ మీ పల్లె రుచులను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా రెస్టారెంట్ ను కలియ తిరిగారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన ఆహారం అందించి వారి మన్నలను పొందాలని, వ్యాపారాన్ని దినదినాభివృద్ధి చెందించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు ని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో చింతలపల్లి వితేష్, చింటూ రావు, మహేష్, గొల్ల సతీష్ బాబు, పోనక ప్రసాద్, సింగిరి ధనుష్, పీ దుర్గాప్రసాద్ రావు, నాయినేని ప్రశాంత్ రావు తదితరులు పాల్గొన్నారు...

## (ఐ.జి.పి ) ఆవుల వెంకట రంగనాథ్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన కేబి హెచ్‌బీ వాసులు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా నియమించిన తెలంగాణ మల్టీ జోన్ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (ఐ .జి .పి ) ఆవుల వెంకట రంగనాథ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన కే బి హెచ్ బీ వాస్తవ్యులు.. ఈ కార్యక్రమంలో కొల్లా శంకర్ , ఏ రంగబాబు, నామన బుల్లి రాజు , దొర బాబు, అనిల్ కుమార్, వెంకట్ నారాయణ ,మహేశ్వర్ రెడ్డి, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## జెఎన్‌టియూ యూనివర్సిటీ క్యాంపస్ కాలేజీకి ఖోఖోలో ద్వితీయ స్థానం...

### క్రీడాకారులకు మెరుగైన శిక్షణ ఇస్తున్న స్పోర్ట్స్ ఫిజికల్ డైరెక్టర్ నల్లగొండ అశోక్ కు అభినందనలు తెలియజేసిన ప్రిన్సిపాల్ డాక్టర్ జీవీ నర్సింహా రెడ్డి..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



హైదరాబాద్ నర్సింహా రెడ్డి ఇంజనీరింగ్ కాలేజీ లో జరిగిన ఇంటర్ జోన్ పోటీల్లో జె ఎన్ టి యూ యూనివర్సిటీ కాలేజీ క్రీడాకారులకు ఖో ఖో లో రెండో స్థానం లో నిలిచారు. నర్సింహా రెడ్డి ఇంజనీరింగ్ కాలేజీ లో 29 ఫిబ్రవరి నుండి మార్చ్ 2వరకు జరిగిన పోటీల్లో పలు ఇంజనీరింగ్ కాలేజీ లకుచెందిన క్రీడాకారులు పాల్గొన్నారు. కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ జీవీ నర్సింహా రెడ్డి కి సెక్రటరీ స్పోర్ట్స్ కౌన్సిల్ డాక్టర్ ఎన్ ఎస్ దిలీప్ గెలుపొందిన క్రీడాకారులను పరిచయం చేశారు. ప్రిన్సిపాల్ జీవీ నర్సింహా రెడ్డి క్రీడాకారులను ప్రిన్సిపాల్ ఛాంబర్ లో అభినందనలు తెలుపుతూ విద్యార్థులకు చదువు తో పాటు క్రీడా రంగం లో కూడ మంచి ప్రవీణ్యం సంపాదించాలి అన్నారు. చదువు విద్యార్థి కి ఎంత ముఖ్యమో క్రీడలు అంతే అవసరం అన్నారు. క్రీడలవల్ల మానసిక ఉల్లాసం కలుగుతుంది అందువల్ల చదువు కునే సమయం లో మనసు పూర్తి గాచదువు పట్ల లగ్నం చేసే అవకాశం ఉంటుంది, అప్పుడు మనం అనుకున్న లక్ష్యం సాధించి మన కోసం ఎంతో కష్టం చేస్తున్న తల్లిదండ్రుల కోరిక మన ఆశయం నేర వేర్చుకొని జీవితం లో ఉన్నత స్థాయి లో స్థిర పడే అవకాశం ఉంటుంది, చదువు ఎంత ముఖ్యం మే శరీరానికి వ్యాయామం కూడ అంతే అవసరంఅన్నారు. యూనివర్సిటీ లో వైస్ ఛాన్స్ లర్ గా డాక్టర్ కట్టా నర్సింహా రెడ్డి బాధ్యత లు తీసుకున్న తరువాత స్పోర్ట్స్ విషయం లో క్రీడాకారులకు కావలసిన ఆధునిక సౌకర్యాలు అందిస్తూ ఉన్నారు మన క్యాంపస్ క్రీడాప్రాంగణంలో పలు సదుపాయాలు ఉన్నాయి. విద్యార్థులు విధి గా వాటిని ఉపయోగం లోకి తెచ్చుకొని వారికి అభిరుచి ఉన్న క్రీడా రంగం లో బాగా రాణించి యూనివర్సిటీ కి కాలేజీ పేరు తేవాలి అన్నారు. ఇక్కడ చదువుకునే విద్యార్థులు చాలా అదృష్టవంతులు మీకు అందుబాటులో మంచి అనుభవం ఉన్న కోచ్ డాక్టర్ దిలీప్ ఫీజికల్ డైరెక్టర్ డాక్టర్ నల్లగొండ అశోక్ మీకు ఎల్లపుడు అందుబాటులో ఉంటూ శిక్షణ ఇస్తూ మిమ్మల్ని మంచి క్రీడాకారులు తీర్చి దిద్దుతూ పలు పోటీ లకు మిమ్మల్ని సిద్ధం చేయడమే కాకుండా వెళ్లిన ప్రతి పోటీలో బహుమలు పొందే లా శిక్షణ ఇవ్వండం జరుగుతుంది. మంచి శిక్షణ ఇస్తున్న స్పోర్ట్స్ డైరెక్టర్ డాక్టర్ దిలీప్ కి మీ వెంట ఉండి మీకు అన్ని విధాలుగా సహాయం అందిస్తూన్న డాక్టర్ నల్లగొండ అశోక్ కు నా అభినందనలు. మీరు మెరుగైన శిక్షణ పొంది అనేక బహుమతులు పొంది యూనివర్సిటీ కి పేరు తేవాలి అని క్రీడాకారులకు సర్టిఫికెట్స్, మెడల్స్, ట్రోఫీ లను అందించి అభినందనలు, తెలియజేసిన ప్రిన్సిపాల్ డాక్టర్ జీవీ నర్సింహా రెడ్డి..

TIMES OF VARTHA (07-03-24)ff_times of varha main (13-2).qxd 3/7/2024 6:03 AM Page 5



# 'రైతు నేస్తం' కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి**

**ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్



అన్నదాతకు ఆలంబనగా నిలిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు నేస్తం కార్యక్రమాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని నిజామాబాద్ రూరల్ శాసన సభ్యులు డాక్టర్ ఆర్. భూపతిరెడ్డి సూచించారు. రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ వ్యవస్థను అనుసంధానం చేస్తూ 'రైతు నేస్తం' పేరిట రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి బుధవారం వర్చువల్ ద్వారా శ్రీకారం చుట్టిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా డిచ్ పల్లి మండలం మెంట్రాజ్ పల్లి రైతు వేదిక నుంచి రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, ఇతర వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ముఖ్యమంత్రితో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తదితరుల సందేశాలను, ఆదర్శ రైతుల అనుభవాలను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స్థానిక రైతులతో కలిసి ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపతిరెడ్డి స్థానిక రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ., ఆధునిక సాంకేతికతను సాగు రంగానికి అనుసంధానం చేస్తూ, రైతుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం రైతు నేస్తం కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు. తొలివిడతగా 110 రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ వ్యవస్థను సమకూర్చడం జరిగిందని, దశల వారీగా వచ్చే ఉగాది నాటికి రాష్ట్ర వ్యాప్తంగా గల 2601 రైతు వేదికలకు దీనిని విస్తరించనుందని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులు ప్రతి మంగళ, శుక్రవారం నాడు వారంలో రెండు రోజులు నిష్ణాతులైన వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులను సంప్రదించి తమ సమస్యలను వారి దృష్టికి తెచ్చి పరిష్కరించుకునే వెసులుబాటు ఏర్పడిందని అన్నారు. ప్రధానంగా పంటల సాగుకు అయ్యే పెట్టుబడిని తగ్గించుకోవడం, నూతన వంగడాల తయారీ, అధిక దిగుబడులను సాధించేందుకు పాటించాల్సిన పద్ధతులపై సలహాలు, సూచనలు, మెళకువలు తెలుసుకునేందుకు రైతు నేస్తం ఎంతగానో దోహదపడుతుందని సూచించారు. నేటి పరిస్థితుల్లో రైతులు సేంద్రీయ వ్యవసాయం, పంట మార్పిడిపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన సమయాల్లో రైతులు పెద్ద ఎత్తున నష్టపోతున్నందున వారిని ఆదుకోవాలనే కృత నిశ్చయంతో ప్రభుత్వం అన్ని రకాల పంటలకు పంటల బీమా వర్తింపజేయాలని సాహసోపేత నిర్ణయం తీసుకుందన్నారు. ప్రభుత్వమే పూర్తిగా బీమా ప్రీమియం భరిస్తూ, వచ్చే వానా కాలం సీజన్ నుండి పంటల బీమా పథకాన్ని అమలు చేయనుందని వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటును సద్వినియోగం చేసుకుని ప్రతి రైతు ఆర్థికాభివృద్ధి సాధించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వాజిద్ హుస్సేన్, పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు జగన్నాథ చారి, వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# జర్నలిజంలో మహిళల పాత్ర ఎంతో కీలకం

**నగర మేయర్ దండు నీతూ కిరణ్**

**ప్రెస్ క్లబ్ లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



మీడియా రంగంలో పురుషులతో సమానంగా మహిళా జర్నలిస్టులు కూడా నేడు పోటీ పడుతుండటం విశేషమని, సమాజంలో మహిళల పాత్ర ఎంతో కీలకమని నగరమేయం దండు నీతూ కిరణ్ కొనియాడారు. నిజామాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేయర్ నీతూ కిరణ్, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ స్రవంతి రెడ్డి హాజర య్యారు. మహిళా జర్నలిస్టులతో కలిసి క్యారం ఆడారు. వివిధ మీడియా సంస్థల్లో పనిచేస్తున్న మహిళా జర్నలిస్టులు యాంకర్లు, సబ్ ఎడిటర్లను ఘనంగా సన్మానించారు. మహిళా జర్నలిస్టుల ఆధ్వర్యంలో అతిథులను సన్మానించారు. ఇందులో భాగంగా మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఇతర వృత్తులతో పోలిస్తే మీడియా రంగంలో మహిళలు పనిచేయడం వార్తా సేకరణలో పోటీపడటం ఎంతో కష్టమని మేయర్ నీతూ కిరణ్ అన్నారు. ఎంతో మంది శ్రమిస్తేనే ఒక వార్త ఒక కథనం ప్రజల్లోకి వెళ్తుందని వివరించారు. అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళలు మీడియా రంగంలోనూ రాణించాలని మేయర్ పిలువునిచ్చారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలవాలన్నారు. నిజాన్ని నిర్భయంగా ప్రజల్లోకి తీసుకువెళ్ళేది ఒక్క మీడియా తోనే సాధ్యమని మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత అన్నారు. కులం కంటే కలం గొప్పదని జర్నలిస్టులు రాసే ప్రతివార్త సమాజానికి ఒక మంచి సందేశంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు రామకృష్ణ, శేఖర్, కోశాధికారి సందీప్, నిర్వహణ కార్యదర్శి మోహన్, కమిటీ ప్రతినిధులు గోవింద్ రాజు, ప్రసాద్, రవి చరణ్, సుదర్శన్, ప్రీతం, అహ్మద్, సీనియర్ జర్నలిస్టులు దుర్గం జగన్, మధు, వెంకటేష్, గంగా దాస్ శ్రీకాంత్, కత్తుల రాజేష్, శ్రీనివాస్ రెడ్డి, నర్సయ్య, రాజేష్, సతీష్, భూమేష్ తదితరులు పాల్గొన్నారు. సన్మానం అందుకున్న మహిళా జర్నలిస్టులలో సంగీత, లావణ్య, శ్రీవాని, అనిత, అర్చన, సంధ్య, సలేహా, సోనీ, తులసి, ఆస్రా సన్మానం అందుకున్నారు.

## నవ్యభారతి స్కూల్లో అట్టహాసంగా వైజ్ఞానిక శాస్త్ర ప్రదర్శన

**ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించిన చైర్మన్ సంతోష్ కుమార్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం



నగరంలోని దాస్ నగర్ గల నవ్యభారతి గ్లోబల్ స్కూల్లో వైజ్ఞానిక ప్రదర్శన (సైన్స్ ఫెయిర్) ను పాఠశాల చైర్మన్ సంతోష్ కుమార్, ప్రిన్సిపల్ శ్రీదేవి అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ సంతోష్ కుమార్ ప్రిన్సిపల్ శ్రీదేవి వైజ్ఞానిక శాస్త్ర ప్రదర్శన ఉద్దేశించి మాట్లాడుతూ నర్సరీ నుంచి 9వ తరగతి వరకు ఉన్న విద్యార్థులు సైన్స్, ఈవీఎస్, సోషల్, మ్యాథమెటిక్స్ అంశాలలో ప్రాజెక్ట్ మోడల్స్ సుమారు 300 లకు పైగా ప్రదర్శించారని వారు పేర్కొన్నారు. తమ పాఠశాలలో ప్రతి సంవత్సరం నిర్వహించే కల్చర్ స్పోర్ట్స్ ఈవెంట్స్ తో పాటు సైన్స్ ఫెయిర్ ను నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని, తమ పాఠశాలను విద్యార్థులు ప్రతి ఒక్కరు అన్ని అంశాలలో ప్రాతినిధ్యం వహించి వారిలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసే ఉద్దేశంతో సైన్స్ ఫెయిర్ ను నిర్వహించామని వారు తెలిపారు. ఈ ప్రదర్శనను విద్యార్థులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు ఈ వైజ్ఞానిక శాస్త్ర ప్రదర్శనను ఆసక్తిగా వీక్షించారు. ముఖ్యంగా నర్సరీ నుంచి ప్రైమరీ పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సోలార్ సిస్టం, మ్యాథమెటిక్స్ ట్రిక్స్, వైజ్ఞానిక శాస్త్ర ప్రదర్శనలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సైన్స్ ఫెయిర్ ప్రదర్శన రెండు రోజులు తమ పాఠశాలలో నిర్వహించనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఆర్ లత, వైస్ ప్రిన్సిపల్ సరిత, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మూర్ నియోజకవర్గం వర్గ అభివృద్ధికి 6 కోట్లు

టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్



ఆర్మూర్ నియోజక వర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, 6 కోట్లు మంజూరు చేశారని, ఆర్మూర్ నియోజకవర్గం ఇంచార్జ్ పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఆయనను బుధవారం మర్యాద పూర్వకముగా కలిసి ఆర్మూర్ నియోజకం సమస్యల పై చర్చించి నిధులు మంజూరు చేయాలని కోరగా, సీఎం రేవంత్ రెడ్డి శానుకూలంగా స్పందించి, 6 కోట్ల రూపాయలు మంజూరు చేశారని, పివిఆర్ తెలిపారు. ఈ సందర్భముగా వినయ్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఎడపల్లిలో వీడియో కాన్ఫరెన్స్ యూనిట్‌ను వర్చువల్‌గా ప్రారంభించిన సీఎం

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





రైతునేస్తం పేరిట రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ సమీక్ష సదుపాయం అందుబాటులోకి తీసుకువచ్చిందని డీడీఏ, ఆత్మ పిడీ తిరుమల ప్రసాద్ పేర్కొన్నారు. బోధన్ నియోజకవర్గంలోని ఎడపల్లి రైతు వేధికలో వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ ను బుధవారం సచివాలయంలో వర్చువల్ గా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఈమేరకు బోధన్ నియోజకవర్గంలోని ఎడపల్లి, బోధన్, రెంజల్, నవీపేట్, వర్ని,రుద్రూర్, తదితర మండలాలకు చెందిన వ్యవసాయ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొని కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా డీడీఏ,ఆత్మ పిడీ తిరుమల ప్రసాద్ మాట్లాడుతూ... వ్యవసాయంలో విస్తరణా కార్యకలాపాల బలోపేతంతో రైతులకు నూతన సాంకేతికత పరిజ్ఞానంపై అవగాహన కల్పించి పంట ఉత్పత్తి పెంచాలన్నది వ్యవసాయ శాఖ లక్ష్యమని అందులో భాగంగా అన్ని రైతు వేధికలో వీడియో కాన్ఫరెన్స్ యూనిట్లు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకొందని అందులో భాగంగానే రాష్ట్రంలో మొదటి విడతలో 110నియోజవర్గాల్లో ని రైతు వేధికల్లో ఏర్పాటు చేయడం జరిగిందని వాటిని సీఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లు లాంఛనంగా ప్రారంభించారన్నారు. వ్యవసాయం రంగంలో విస్తరణ కార్యకలాపాలు బలోపేతం చేయడం ద్వారా రైతులకు నూతన సాంకేతికత పరిజ్ఞానంపై విస్తృత అవగాహన కల్పించి పంటల ఉత్పత్తి పెంచాలన్నది వ్యవసాయ శాఖ లక్ష్యమని, వ్యవసాయ రంగంలో వస్తున్న విప్లవాత్మక మార్పులు, ఆవిష్కరణలు క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లడంతో పాటు విస్తరణ సేవలు విస్తృతం చేసేందుకు రైతునేస్తం పేరిట రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ సదుపాయం అందుబాటులోకి తీసుకువచ్చారన్నారు. ఈప్రాజెక్ట్ వల్ల శాస్త్రవేత్తలు, అధికారులు, రైతుల మధ్య విషయ మార్పిడి సులభతరం చేయడంతోపాటు పరిష్కారాలు పొందడానికి జూమ్ లేదా యూట్యూబ్ లైవ్ ద్వారా రైతు వేదికలను అనుసంధానం చేయడానికి వీలవుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ రజిత యాదవ్,ఆర్డీవో రాజాగౌడ్, నియోజకవర్గంలోని ఎడపల్లి, బోధన్, నవీపేట, రెంజల్ వ్యవసాయ అధికారులు , వ్యవసాయ విస్తరణ అధికారులు, సొసైటీ చైర్మన్ లు, సుమారు 200 మంది రైతులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా పుడమి విద్యాసంస్థల వార్షికోత్సవ వేడుకలు

**కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణ హీరో సంపూర్ణేష్ బాబు**

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



పుడమి విద్యాసంస్థల వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం హయత్ నగర్ లోని ధనుంజయ పంక్షన్ హాల్ లో వార్షికోత్సవ వేడుకలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు గా ప్రముఖ హీరో సంపూర్ణేష్ బాబు, కిరణ్ కుమార్,నటి సిరి చందనలు హాజరయ్యారు. అనంతరం నిర్వాహకులు అతిధులను శాలువాలతో ఘనంగా సన్మనించారు. విద్యార్థిని విద్యార్థులు వివిధ వేశాధారణాలతో సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. అనంతరం నిర్వాహకులు ముఖ్య అతిధులతో కలిసి జ్ఞాపికలను అందించి ఘనంగా వేడుకలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా హీరో సంపూర్ణేష్ బాబు మాట్లాడుతూ మీ పిల్లలకు ఎంత అద్భుతంగా ఎంత మంచి పాఠశాలలో చదివిస్తున్నామని, ఎంత బాగా చూసుకుంటున్నామని కాదు మీ పిల్లలకు మీరు ఫోన్ ఇవ్వకుంటే మీ పిల్లలను అంతకంటే గొప్పగా చూసుకున్నవారావుతారని విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. విద్యాతోనే ఉన్నత శిఖరాలను చేరుకుంటారని,కష్టపడి కాకుండా ఇష్టంగా చదవాలని విద్యార్థులను కోరారు. పుడమి విద్యాసంస్థ దినదినాభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమం లో పుడమి విద్యాసంస్థల డైరెక్టర్ శ్రీనివాస్ యాదవ్, ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ వెంకటేశ్వరరావు, పాఠశాల సిబ్బంది, తదితరులు హాజరయ్యారు.

## పాఠశాల విద్యార్థులకు కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం..


టైమ్స్ ఆఫ్ వార్త - మెండోరా



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బుస్సాపూర్ విద్యార్థులకు సుమారు 20 లక్షల రూపాయల విలువ కంప్యూటర్లు జిరాక్స్ 10 బ్యాటరీలు ప్రభుత్వం సరఫరా చేయబడినది ఈ సందర్భంగా కంప్యూటర్ తరగతుల గదికి ప్రముఖ వైద్యులు డాక్టర్ ప్రకాష్ డిసిసిబి చైర్మన్ నాగంపేట శేఖర్ రెడ్డి బుస్సాపూర్ గ్రామ మూసాపూర్ ఎంపీటీసీ సాయన్న చేతులను మీదుగా ప్రారంభించబడింది. నేటి ఆధునిక యుగంలో డిజిటల్ తరగతులు ప్రతి ఒక్కరికి అవసరమని విద్యార్థులకు మరియు ఉపాధ్యాయులకు ఎంతో ఉపయోగమని ప్రముఖ వైద్యులు డాక్టర్ ప్రకాష్ తెలపడం జరిగింది. నాగం పేట శేఖర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం ఎన్నో సదుపాయాలు కల్పిస్తుందని బ్లాక్ బోర్డు అవసరం లేకుండా చేసిందని కేంద్ర ప్రభుత్వం ఇటు రాష్ట్ర ప్రభుత్వం విద్యకు వైద్యానికి తొలి ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని ఇది విద్యార్థులకు అదృష్ట దినముగా దేశ భవిష్యత్తు విద్యార్థుల పైన ఆధారపడి ఉందని విద్యార్థులు గ్రామానికి రాష్ట్రానికి వెన్నుముక లాంటి వారు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంత్రి రమేష్ మాస్టర్ గంగాధర్ మాజీ సర్పంచ్ గోపాల్ డాక్టర్ మారుతి పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రూ. 3 లక్షల విలువ చేసే ఎల్ఓసిలు అందించిన ఎమ్మెల్యే ధన్పాల్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



బాధితులకు వైద్యం కోసం నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త ఎల్ఓసి కాపులను అందజేశారు. నిజామాబాద్ నగరంలోని గాజుల్ పెట్ కు ప్రాంతానికి చెందిన సునీతాకు రూ.1,50,000, డీ. ప్రశాంత్ కు రూ.1,50,000 తన కిడ్నీ ఫెయిల్ అవ్వడం ఆరోగ్యం బాగాలేనందున అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా ను సంప్రదించగా వెంటనే సీఎం లేఖ ద్వారా సిపారస్ చేశారు. వెంటనే స్పందించిన అధికారులు ఒకొక్కరికి 1,50,000 వేలు రూపాయల చొప్పున ఎల్ ఓ సి కాపీలును అందజేశారు. ఈ సందర్బంగా ప్రజలకు ఏ అవసరం తక్షణమే స్పందించి ఆదుకుంటానని సూర్యనారాయణ తెలిపారు. అనంతరం సునీత, ప్రశాంత్ కుటుంబ సభ్యులు మంజూరు చేపించినందుకు అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణకు ధన్యవాదములు తెలిపారు.

## నేడు పశువధ శాల వేలంపాట నిర్వహణ..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



పట్టణంలోని పశు వధశాల నిర్వహణకు నేడు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో వేలం పాటను జరపనున్నట్లు మున్సిపల్ కమిషనర్ వెంకటనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం 11 గంటలకు కార్యాలయంలో నిర్వహించే వేలం పాటకు ఔత్సాహికులు సూచించిన సమయంలో వేలం పాటలో పాల్గొనాలని ఆయన కోరారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం, 07-03-2024


## రాణాకలాన్ శివారులోని పంటపొలాల్లో బోరు బావుల వద్ద చోరీ..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలం రాణాకలాన్ గ్రామ శివారులోని వ్యవసాయ బోర్ల వైర్లను, ట్రాన్స్ఫార్మర్లను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేస్తూ చోరీకి పాల్పడుతున్నారని ఆ గ్రామ రైతులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాపునగర్, బుధవారం రాణాకలాన్ గ్రామ శివారుల్లో గల ట్రాన్స్ఫార్మర్ల వద్దగల ఎర్త్ పైపులను, బోరు బావుల వైర్లను గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారు. దీనిపై ఎడపల్లి పోలీసులకు రైతులు ఫిర్యాదు చేయడంతో ఘటనా స్థలానికి ఎస్సై విక్రం చేరుకొని పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ... గత కొద్ది కాలంగా గుర్తు తెలియని వ్యక్తులు రెచ్చిపోతూ బోరు మోటార్లు, ట్రాన్స్ఫార్మర్స్ ల చోరీకి పాల్పడుతున్నారని ముఖ్యంగా తమ వ్యవసాయ భూములను బోరు బావుల కింద ఉన్నాయని అన్నారు. కొందరు వ్యక్తులు ట్రాన్స్ఫార్మర్ల ఆయిల్, కాయల్స్ దొంగతనం చేయడమే కాకుండా బోరు మోటార్ల వైర్లను కూడా దొంగిలిస్తూ ఉండడంతో చేతికొచ్చిన పంట పొలాలకు నీటిని అందివ్వడం కష్టంగా మారిందని, దీంతో పంటలు ఎండిపోతున్నాయని వాపోయారు. చోరీకి పాల్పడుతున్న వ్యక్తులను వెంటనే పట్టుకొని శిక్షించాలని రైతులు కోరారు.

## రైల్వే సీనియర్ సెక్షన్ మెకానికల్ ఇంజనీర్ పద్మారావుకు పుట్టినరోజు శుభాకాంక్షలు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

సౌత్ సెంట్రల్ రైల్వే శాఖలో సీనియర్ సెక్షన్ ఇంజనీర్ మెకానికల్ గా విధులు నిర్వహిస్తున్న పెరుమాళ్ళ పద్మారావు 60వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. నిజామాబాద్ స్థానిక వాస్తవ్యుడైన పద్మారావు 1987 సంవత్సరంలో మెకానికల్ ఇంజనీర్ గా రైల్వే శాఖలో అప్రెంటిస్ గా ఉద్యోగంలో చేరాడు. అదేవిధంగా అంచలంచలుగా పదోన్నతులు సైతం పొందాడు. అంతేకాకుండా సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ నిజామాబాద్ బ్రాంచ్ సెక్రటరీగాను, హైదరాబాద్ డివిజన్ అసిస్టెంట్ డివిజనల్ సెక్రెటరీగాను 1992 నుంచి 2022 వరకు నాయకత్వం వహించాడు. విధి నిర్వహణలో ఆయన 37 సంవత్సరాలు సమర్థవంతంగా పూర్తి చేసుకున్నాడు. అతి త్వరలో ఆయన ఉద్యోగ విరమణ పొందుతున్న నేపథ్యంలో 60వ పుట్టిన రోజు వేడుకలను వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు ఆయనకు శాలువాతో సత్కరిస్తూ పూల మాలలతో సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ స్టేషన్ ఫైర్ ఆఫీసర్ పి. నర్సింగ్ రావు, రిటైర్డ్ రైల్వే ఉద్యోగి శంకర్, మాజీ కార్పొరేటర్ సాయిలు, పోలీసు శాఖ ఉద్యోగులు శేషారావు, కిషన్, శ్రేయోభిలాషులు మోహన్, వేణు, అంబదాస్, నందకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లుల కోసం కలెక్టరేట్ ముందు ధర్నా

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీ యూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య మాట్లాడుతూ గత ఆర్నెల్ల కాలంగా మధ్యాహ్న భోజన కార్మికులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న పిల్లలకు ఉదయం రాగి జావా మధ్యాహ్నం భోజనం వండి పౌష్టికమైన ఆహారాన్ని పెడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో 100% పిల్లల హాజరు శాతాన్ని పెంచి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొస్తున్నారు. పేద బలహీన వర్గాలైన కార్మికుల పట్ల ప్రభుత్వం అధికార యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాద న్నారు. జిల్లాకు రావలసిన సుమారు 10 కోట్లు రూపాయల బకాయిలను వెంటనే విడుదల చేయాలని, కార్మికులకు ప్రొసీడింగ్ ఆర్డర్లు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, నిత్యవసర సరుకుల ధరలకు అనుగుణంగా ఒక విద్యార్థికి 25 రూపాయల స్లాబ్ రేటు ఇవ్వాలని, నిత్యవసర వస్తువులు, వంటగ్యాస్, కోడిగుడ్లను ప్రభుత్వమే సరఫరా చేయాలని, కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, ఏజెన్సీల అక్రమ తొలగింపులు ఆపాల ని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్ ఏవో కు వినతిపత్రం అంద జేశారు. ఈనెల 12వ తేదీ వరకు బిల్లులు చెల్లించని ఎడల 13వ తేదీ నుంచి సమ్మెకు వెళ్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సాయమ్మ, చక్రపాణి, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు పి. నర్సింగరావు, నాయకులు పి. హనుమాన్లు, నాగలక్ష్మి స్రవంతి, బాలరాజ్, గంగాధర్, విజయలక్ష్మి, నరేష్, మధ్యాహ్న భోజన కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్ ఆర్ఎస్‌ను ఉచితంగా చేపట్టాలి

**ఇచ్చిన హామీలను, 6 గ్యారంటీలను వెంటనే అమలు చేయాలి**

**కాంగ్రెస్ పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు**

**ధర్నాలో నగర మేయర్ దండు నీతు కిరణ్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




నిజామాబాద్ జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ మాజీ శాసనసభ్యులు గణేష్ బిగాల ఆదేశాల మేరకు ధర్నా చౌక్ లో ఎల్ఆర్ఎస్ ఉచితంగా క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ నగరం మేయర్ దండు నీతూ కిరణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఎల్ఆర్ఎస్ ను ఉచితంగా చేపట్టాలని, రాష్ట్రంలో 25.44 లక్షల మంది ఎల్లారీస్ దరఖాస్తుదారుల నుంచి రూ. 20వేల కోట్లు వసూలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమవుతుందన్నారు. కాంగ్రెస్ మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, బట్టి విక్రమార్క, సీతక్క, ఎల్ఆర్ఎస్ డబ్బులు కట్టవద్దని చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఉచితంగా ఎల్ఆర్ఎస్ అమలు చేస్తామని చెప్పడం జరిగిందన్నారు. ప్రజల దగ్గర నుంచి ఎలాంటి చార్జీలు వసూలు చేయకుండానే రెగ్యులరైజ్ చేస్తామన్న హామీకి కట్టుబడి ఉండాలన్నారు. ఎన్నికల ముందు చెప్పిన మాటలు కాంగ్రెస్ నేతలు ప్రస్తుతం మంత్రులుగా ఉన్నారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే కరెంటు కోతలు మొదలయ్యాయని, రైతులు నీళ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. 6 గ్యారంటీలు అమలు చేయకుండా ప్రజలను మభ్యపెట్టడమే కాకుండా ఫ్రీ బస్సులు పెట్టి ఎక్కువ బస్సులు నడపకుండా మహిళల మధ్య గొడవలకు దారి తీస్తున్నారని ఆరోపించారు. ప్రజల సమస్యలను పట్టించుకోని ఎల్ఆర్ఎస్ ఉచితంగా చేయాలని లేని పక్షంలో ఈనెల 7న జిల్లా కలెక్టర్ ఆర్డీవోలకు వినతి పత్రాలను అందజేస్తాం. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ విట్టల్ రావు, ధర్పల్లి జెడ్పిటిసి బాజిరెడ్డి జగన్ మోహన్, గడ్డం సుమన రెడ్డి, పార్టీ నగర అధ్యక్షుడు సిర్ప రాజు, కార్యదర్శి ఎనగందుల మురళి, మీర్ మాజాజ్ అలీ ప్రభాకర్ రెడ్డి, దండు శేఖర్, సుజిత్ సింగ్ ఠాకూర్, సత్య ప్రకాష్, సుదాం రవి చందర్, ఫయాజ్, చింతకాయల రాజు, చింత మహేష్, ఫహీం తదితరులు పాల్గొన్నారు.

## అంబంలో పెద్దమ్మ ఆలయంలో చోరీ... 10వేల నగదు, బంగారం చోరీ..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలం అంబం గ్రామంలోని పెద్దమ్మ ఆలయంలో మంగళవారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడ్డారని ఎడపల్లి ఎస్సై విక్రమ్ పేర్కొన్నారు. ఈమేరకు పెద్దమ్మ ఆలయంలోని 6 గ్రాముల బంగారం, హుండీ తాళం పగులగొట్టి అందులోని రూ. 10వేల నగదును ఎత్తుకెళ్లారని తెలిపారు. 10వేల నగదుతో పాటు బంగారు మంగళ సూత్రం, బంగారు ముక్కుపుడక, 2గ్రాముల వెండి కళ్లు దొంగలు ఎత్తుకెళ్లినట్లు పెద్దమ్మ తల్లి ఆలయ అధ్యక్షులు పిస్క గంగాప్రసాద్ ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు.

## ప్రభుత్వం ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా అమలు చేయాలి

**ఆరు గ్యారంటీల్లోని 13 పథకాలను వెంటనే అమలు చేయాలి**

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి




సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ఎల్ఆర్ఎస్ పై బుధవారం మెయిన్ రోడ్డుపై బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ధర్నా చేపట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా చేయాలని, ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీల్లో 13 పథకాలతోపాటు ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన 420 హామీలను అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో తాటికొండ సీతయ్య, ఎస్ఏ. రజాక్, ఉప్పలయ్య, మణి వెంకన్న, సోమేష్, వెంకన్న, గుండగాని రాములు గౌడ్, వివిధ మండలాల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎడపల్లి లో భేటీ బచావో, భేటీ పడావో పై అవగాహన..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి




దేశంలో లింగ వివక్ష, మహిళా సాధికారత గురించిన ఆందోళనలను పరిష్కరించడానికి భారత ప్రభుత్వం 2015లో బేటీ బచావో, బేటీ పఢావో పథకాన్ని ప్రవేశపెట్టిందని జడ్పీ వైస్ చైర్మన్ రజిత యాదవ్, ఎంపీపీ శ్రీనివాస్ పేర్కొన్నారు. బేటీ బచావో, బేటీ పఢావో అంటే 'ఆడపిల్లను రక్షించాలి, ఆడపిల్లను చదివించాలి అని లింగ పక్షపాతానికి వ్యతిరేకంగా పౌరులకు అవగాహన కల్పించడం మరియు బాలికల సంక్షేమ సేవల సామర్థ్యాన్ని మెరుగుపరచడం ఈపథకం లక్ష్యమని వారన్నారు. ఈమేరకు ఎడపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం భేటీ బచావో, భేటీ పడావో పై ఐసీడీఎస్, మహిళా సాధికారత మిషన్ ఆధ్వర్యంలో అంగన్వాడీ, ఏఎన్ఎంలకు ఆశలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జడ్పీ వైస్ చైర్మన్ రజిత యాదవ్, ఎంపీపీ శ్రీనివాస్ తో పాటు పలువురు అధికారులు మాట్లాడుతూ... బేటీ బచావో బేటీ పఢావో యోజన కింది లక్ష్యాలను సాధించడం ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని అందులో ముఖ్యంగా పిల్లల లింగ నిష్పత్తిని మెరుగుపర చడమన్నారు, లింగ సమానత్వం మరియు మహిళా సాధికారతను సాధించడమేనని, లింగ-పక్షపాతం, లింగ-ఎంపిక తొలగింపును నిరోధించడమే అని తెలిపారు. ఆడపిల్లల మనుగడ మరియు రక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత అన్నారు. అంతేకాకుండా ఆడపిల్లల విద్య వివిధ రంగాల్లో భాగస్వామ్యాన్ని ప్రోత్సహించాలన్నారు. అనంతరం ఈ నెల 8న జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పలువురు మహిళలకు, మహిళా ఉద్యోగులకు శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గోపాల కృష్ణ, తహసీల్దార్ ధన్వాల్, ఎస్సై విక్రమ్, సీడీపీఓ జానకి, జిల్లా మిషన్ కో ఆర్డినేటర్ శ్రవంతి, ఎంపీటీసీలు వనజ, మనీషా, ఏపీఎం సాయిలు, ఐసీడీఎస్ సుపరువైజర్ విజయ రాణి, పోషన్ అభియాన్ అధికారి రాంబాబు, అంగన్వాడీ టీచర్లు, ఏ ఎన్ ఎంలు, ఆశాలు, వివోలు తదితరులు ఉన్నారు.

## నాడు అడ్డ గోలుగా మాట్లాడిన నేటి కాంగ్రెస్ మంత్రులు నేడు నోరు ఎందుకు మెదపడం లేదు..?

**నిజామాబాద్ రూరల్ నాయకుడు, ధర్పల్లి జెడ్పిటిసి బాజిరెడ్డి జగన్మోహన్**

**ఎల్ ఆర్ఎస్ ను ఉచితంగా అమలు చేయాలని డిమాండ్**

**ఎల్ఆర్ఎస్‌పై రోడ్డెక్కి ఆందోళన చేపట్టిన బీఆర్ఎస్ రూరల్, అర్బన్ శ్రేణులు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




ఎల్ఆర్ఎస్ ను ఉచితంగా అమలు చేయాలని నాడు అడ్డ గోలుగా మాట్లాడిన నేటి కాంగ్రెస్ మంత్రులు, నేడు ఎందుకు నోరు ఎందుకు మెదపడం లేదని నిజామాబాద్ రూరల్ నాయకుడు ధర్పల్లి జెడ్పిటిసి బాజిరెడ్డి జగన్ మోహన్ మండిపడ్డారు. బుధవారం బీ అర్ ఎస్ పార్టీ రాష్ట్ర అధిష్టానం పిలుపు మేరకు నిర్వహించిన ధర్నాలో నిజామాబాద్ నగరంలోని ధర్నా చౌక్ లో ధర్నా నిర్వహించి మాట్లాడుతూ.. ఎల్ఆర్ఎస్ విషయంలో కాంగ్రెస్ సర్కారు ఫీజుల పేరిట చేస్తున్న వసూలును నిలిపివేయాలంటూ నినాదాలు చేస్తూ నగర మేయర్ దండు నీతూ కిరణ్, జెడ్పి చైర్మన్ దాదన్నగారి విట్టల్, సుమనారెడ్డి, ధర్పల్లి జెడ్పిటిసి బాజీరెడ్డి జగన్, బీఆర్ఎస్ శ్రేణులు నినాదాలు చేశారు. కాంగ్రెస్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బాజిరెడ్డి జగన్ మాట్లాడుతూ.. గతంలో ఎల్ఆర్ఎస్ వద్దు, భూములను ఉచితంగా క్రమబద్ధీకరిస్తామన్న కాంగ్రెస్ పార్టీ నేడు మాట తప్పడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నాడు అడ్డ గోలుగా మాట్లాడిన నేటి కాంగ్రెస్ మంత్రులు, ఇప్పుడు నోరు ఎందుకు విప్పడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎల్ఆర్ఎస్ అంటే ప్రజల నుంచి డబ్బులు దోచుకోవడమే అన్న కాంగ్రెస్ నేతలు ఇప్పుడు ప్రజల నుంచి ఎందుకు డబ్బులు దోపిడీ చేస్తున్నారో చెప్పా లని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఉచిత విధానం అమలు చేసే వరకు ప్రజల తరఫున ప్రభుత్వంపై పోరాడుతామని నినదించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్పోరేటర్లు, బీఆర్ఎస్ శ్రేణులు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రాసం లేక గోమాతలు విలవిల



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ మండల వేణుకిషన్ నగర్ తాండా గ్రామపంచాయతీ పరిధి గాలిబ్ నగర్ గోశాలలో, గోవులు గ్రాసం లేక గోవులు ఎండు డొక్కలవుతున్నాయి. గోశాల ప్రక్కన అడవులున్న, కొందరు అటవి భూములను చదును చేసి పంటలు పండించుకుంటున్నారు. ఆవులు మేయటానికి అటవీప్రంతాలలో ఖాళీ ప్రదేశలే లేకుండపోయానని గోశాల నిర్వకులు తెలిపారు. అటవీప్రాంథాలలో పెద్దపెద్ద రాళ్లు, వాటికీతోడు గుంపులుగుంపులుగా, దట్టంగా మూళ్ళపొదలు యున్నాయని, ఈ పశులు మేయటానికి విలులేకుండపోయానని గోశాలనిర్వకులు ఆవేదన వ్యక్తపరిచారు. ఎవరైనా దాతలు ఎండు గడ్డి ఈ గోశాల పశుపోషనకు అందించాలని గోశాలనిర్వాకులు సాయిలు కోరారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
07-03-2024


## ఘనంగా శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి దేవాలయ 12వ వార్షిక బ్రహ్మోత్సవములు

టైమ్స్ ఆఫ్ వార్త - శంకర్‌పల్లి:



శంకర్పల్లి మండలంలోని రావులపల్లి కలాన్ లో గల మార్కండేయ స్వామి దేవాలయంలో 12వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవములు ఘనంగా జరిగాయి. స్వామివారికి ఉదయం పుణ్య వచనం అఖండ దీపారాధన గణపతి పూజ నవగ్రహ పూజగణపతి హెూమం నిర్వహించారు . తదుపరి రుద్రాభిషేకం అలంకరణ తర్వాత భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా రావులపల్లి పద్మశాలి సంఘం సభ్యులు ఈ కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతంగా సాగడానికి సహకరించిన పెద్దలకు శాలువాలు కప్పి సన్మానించారు.

## గంజాయి మొక్కల సాగు.. రైతు అరెస్ట్



టైమ్స్ ఆఫ్ వార్త - శంకర్‌పల్లి:

సైబరాబాద్ ఎస్ఓటి రాజేంద్రనగర్ పోలీసుల బృందం బుధవారం శంకర్‌పల్లి మండల పరిధిలోని రావులపల్లి కలాన్ గ్రామంలో దాడులు నిర్వహించారు. సుధీర్ (50) అనే రైతు తన వ్యవసాయ భూమిలో వందల సంఖ్యలో గంజాయి మొక్కలను పెంచుతున్నట్లు గుర్తించారు. నిందితుడిని అదుపులోకి తీసుకున్న ఎక్సైజ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటన స్థానికంగా కలకలం సృష్టించింది.

## రాష్ట్ర ప్రభుత్వం గీతాకార్మికులుకు 15 కోట్లు విడుదల చేయడం అభినందనీయం...!

**తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు**

**యం.వి.రమణ, బెల్లంకొండ వెంకటేశ్వర్లు**

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి




రాష్ట్ర ప్రభుత్వం గీతాకార్మికులు కు 15 కోట్లు విడుదల చేయడం అభినందనీయమని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు యం.వి.రమణ, బెల్లంకొండ వెంకటేశ్వర్లు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్లో 5000 కోట్లు ఇవ్వాలని కల్లుగీత కార్మిక సంఘం డిమాండ్ చేయగా అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం 2023-24 బడ్జెట్లో కేవలం 100 కోట్లు ప్రకటించింది. నీరా కొరకు 25 కోట్లు రిలీజ్ చేశామని చెప్పారు. మిగతా డబ్బులు ఇవ్వలేదని దానిలో భాగంగానే 4 వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం 15 కోట్లు విడుదల చేసిందని భావిస్తున్నాము. అందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృషి చేసిన బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కి, ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్రా వెంకటేశం ఐఏఎస్ కి కళ్ళు గీత కార్మిక సంఘం తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాం అని అన్నారు. ఇవి గీత కార్మికుల ప్రమాద నివారణకు సేఫ్టీ మోకుల కోసం ఖర్చు చేయాలని కోరుతున్నాం అని ఈ ఆర్థిక సంవత్సరం మార్చి 31 లోపు మిగతా 60 కోట్లు కూడా విడుదల చేసి గీత కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేయాలని కోరుతున్నామని చెప్పారు. యాదగిరిగుట్టలో కేజీ కేఎస్ రాష్ట్ర మహాసభల సందర్భంగా సేఫ్టీ మోకు డెమో ఇవ్వడం జరిగిందని ఇటీవల సెలక్షన్ కమిటీ సమక్షంలో, సంఘం ఆధ్వర్యంలో అక్కడే డెమో చేశారని కమిటీ ఫైనల్ చేసిన మోకును వృత్తి చేసే వారందరికీ ఉచితంగా ఇవ్వాలని కోరుతున్నామని తెలిపారు. 2023-24 రాష్ట్ర బడ్జెట్లో కేటాయించిన 100 కోట్లు వెంటనే విడుదల చేయాలని 2023 సెప్టెంబర్ 22 న ఇందిరా పార్క్ వద్ద కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో వేలాదిమంది గీత కార్మికులతో మహాధర్నా నిర్వహించామని వివిధ సంఘాల రాష్ట్ర నాయకులు పాల్గొని మద్దతు తెలిపిన విషయాన్ని గుర్తు చేశారు.

# బోధన్‌గా మారిన బహుధాన్యపురం...

- ఎంతో చరిత్ర కలిగిన శ్రీ ఏక చక్రేశ్వర శివాలయం..
- భారతదేశంలోనే అతిపెద్ద మొదటి సాలాగ్రామశిల..
- వివిధ రాష్ట్రాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తారు..
- బకాసుర యుద్ధం ఇక్కడి నేలపైనే జరిగింది..







టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని శ్రీ ఏక చక్రేశ్వర శివాలయానికి ఎంతో చరిత్ర ఉంది. పురాతన ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రం. బోధన్ పట్టణాన్ని గతంలో బహుధాన్యపురం అని పిలిచేవారని, రానురాను బహుధన్ అలా పిలుస్తూ చివరకు బోధన్‌గా మారినట్లు చరిత్ర చెబుతోంది. ఈ ఏకచక్రేశ్వర శివాలయం చరిత్రలోకి వెళితే. మహాభారతంలో భీమ, బకా సుర యుద్ధం ఇక్కడే జరిగిందని పురాణాల్లో కనబడుతోంది. బోధన్ కు అప్పట్లో బహుధాన్యపురం అనే పేరుండేది. అంటే అనేక రకాల ధాన్యాలు పండేవన్నమాట. అందుకే బకాసురుడు ఇక్కడ ఉండేవాడని గ్రామస్తులు బండెడు అన్నాన్ని, ఒక మనిషిని రోజూ అతడికి ఆహారంగా పంపేవాళ్లని, ఆ రాక్షసుడు ఆ అన్నం, మనిషిని తింటే ఊరిపై దాడి చేయకుండా ఉండేవాడని అంటారు. అదే సమయంలో రాజ్యాన్ని కోల్పోయిన పాండవులు బహుధాన్యపురానికి వచ్చారని అప్పుడు భీముడికి, రాక్షసుడి గురించి తెలుస్తుంది. తర్వాత బకాసురుడితో యుద్ధం చేసి అతన్ని చంపేస్తాడని పురాణం. ఆ తర్వాత భీముడు, శాండిల్య మహాముని కలిసి ఇక్కడ ఒక ఆలయం కట్టించి శివలింగాన్ని ప్రతిష్టించారని ఆలయ చరిత్ర అని ప్రచారంలో ఉంది. అయితే ముస్లిం రాజులు దండయాత్రలు చేసి, ఆలయాల ను ధ్వంసం చేస్తున్న సమయంలో ఈ ఆలయాన్ని రక్షించేం దుకు దాన్ని ఇసుక, రాళ్లతో కప్పేశారని అంటారు. అలా కప్పిన ఆలయాన్ని వందల ఏళ్ల పాటు ప్రజలు మరిచిపోయారు. అయితే 1959లో ఒక రైతు ఇల్లు కట్టుకోవడానికి స్థలాన్ని చదును చేస్తుండగా గర్భాలయ శిఖరం బయటపడింది. రాళ్లను తొలగించి చూస్తే ఆలయం చెక్కుచెదరకుండా ఉంది. అదే ఇప్పుడున్న శ్రీచక్రేశ్వర ఆలయం.

### అతిపురాతన శివలింగం

ఆలయంలో ప్రతి సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. గర్భగుడిలో ఎక్కడా లేని విధంగా భారీ పురాతన శివలింగం ఉంటుంది. ప్రతి సోమవారం పెద్ద సంఖ్యలో భక్తులు ఇక్కడి వచ్చి స్వామి వారిని దర్శించుకుంటారు. ప్రతి సోమవారం అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. సోమవారం మధ్యాహ్నం స్వామి వారికి అన్న ప్రసాదాన్ని నైవేద్యంగా పెడతారు. స్వామి వారిని సుందరంగా అలంకరిస్తారు. ఆలయానికి మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు వస్తారు. శివరాత్రి సమయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఉత్సవ కమిటీ



ఆధ్వర్యంలో 5రోజుల పాటు శివరాత్రి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహిస్తారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఆలయ ఆవరణలో మూడు రోజులు జాతర నిర్వహిస్తారు. ఇక్కడికి వచ్చిన భక్తుల కోరికలు తీరుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. అందుకే భక్తులకు కొంగు బంగారంగా విరాజిల్లుతున్నారు స్వామివారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు ఎస్సై మహేంద్ర నాథ్

టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం



మండల కేంద్రంలోని జాజిరెడ్డిగూడెం మూసి వాగు పరివాహక ప్రాంతంలో నుండి రెవిన్యూ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేసే ఇసుక అక్రమ రవాణా దారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై మహేంద్రనాథ్ హెచ్చరించారు. బుధవారం ఆయన మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మూసి వాగు పరిసర ప్రాం తాల్లో ఇసుక అక్రమ రవాణా జరగకుండా ఉదయం రాత్రి వేళలో పోలీస్ పహారా నిర్వహిస్తున్నామన్నారు. గతంలో అక్రమ రవాణా నిర్వహించిన వారిపై కేసు నమోదు చేశామని అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా నిర్వహిస్తే రవాణా చేసిన ట్రాక్టర్ యాజమాన్యాలపై డ్రైవర్ల పై కేసులు నమోదు చేసి సీజ్ చేస్తామని హెచ్చరించారు. తప్పకుండా రెవిన్యూ అనుమతులు తీసుకొని రవాణా నిర్వహించాలని సూచించారు. అక్రమ ఇసుక రవాణాను నివారించడానికి ఇసుక తరలించు ప్రాంతాలలో రెవిన్యూ పికెట్లు, పోలీస్ పికెట్లు, అదే విధంగా హైవేలపై ప్రత్యేక పెట్రోలియింగ్, అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తున్న వారిపై అలాగే అక్రమంగా తరలించే వారికి సహకరిస్తున్న వారి పై దృష్టి సారించి ఇసుక అక్రమ రవాణా జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గృహ నిర్మాణార్థం ఇసుక అవసరాలకు రెవిన్యూ శాఖ నుండి ముందస్తు అనుమతులు తీసుకోవాలన్నారు. ఎటువంటి అసాంగీక కార్యకలాపాలు, ఇసుక అక్రమ రవాణా గాని, పిడిఎస్ రైస్ అక్రమ రవాణా గాని, నాటు సారా తయారీ వంటి సమాచారం ప్రజలు అందజేసి పోలీస్ వారికి సహకరించాలన్నారు.

## 11న ఐదో గ్యారంటీ

(మొదటి పేజీ తరువాయి)..



గత పాలకులు ఈ కర్తవ్యాన్ని విస్మరించారని ఆయన విమర్శించారు. ప్రజల అవసరాలను, ఆశలను గత ప్రభుత్వం వారి రాజకీయ అవసరాలకు మాత్రమే వాడుకుందని అన్నారు. మా ప్రభుత్వం ఆరు గ్యారెంటీలలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఇల్లు లేని వారికి ఇంటి స్థలం, స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షల సహాయం అందించడానికి అవసరమైన కార్యచరణను ప్రారంభించిందని మంత్రి పొంగులేటి అన్నారు. తెలంగాణ రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్, జిల్లా కలెక్టర్లు, మునిసిపల్ కమీషనర్లు ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని పర్యవేక్షిస్తారని తెలిపారు. తొలి విడతలో సొంత స్థలం కలిగిన వారికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేయనున్నామని, 400 చదరపు అడుగులకు తక్కువ కాకుండా ఇండ్లను నిర్మించాలని, హాలు, బెడ్ రూమ్ తో పాటు వంటగది, బాత్ రూమ్ తప్పనిసరిగా ఉండాలన్నారు. మహిళల పేర ఇండ్లను మంజూరు చేస్తామని, ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ఆహార భద్రత కార్డు ఆధారంగా లబ్దిదారుల ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంభందించిన మార్గదర్శకాలను వెంటనే విడుదల చేయాలని అధికారులకు సూచించారు.

# ఎల్‌ఆర్‌ఎస్‌పై బిఆర్‌ఎస్ భగ్గు

**ఉచితంగానే ఎల్‌ఆర్‌ఎస్**

**చేయాలంటూ బిఆర్ఎస్ శ్రేణుల.. ధర్నాలు అన్ని నియోజకవర్గాల**

**కేంద్రాల్లో హెూరెత్తిన నినాదాలు.. నేడు జిల్లా కేంద్రాల్లో కలెక్టర్లు,**

**ఆర్‌డిఓలకు వినతిపత్రాలు**




టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

గతంలో ఎల్ఆర్ఎస్ వద్దు, భూములను ఉచితంగా క్రమబద్ధీకరిస్తామన్న కాంగ్రెస్ పార్టీ నేడు మాట తప్పడంపై బిఆర్ఎస్ శ్రేణులు భగ్గుమన్నారు. నాడు అడ్డగోలుగా మాట్లాడిన నేటి కాంగ్రెస్ మంత్రులు, ఇప్పుడు నో రు ఎందుకు వి ప్పడం లేదని ఆగ్రహం వ్య క్తం చేస్తున్నారు. ఎల్ఆర్ఎస్‌ను నిరసిస్తూ బి ఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. ధర్నాలు, రాస్తారోకోలతో హెూరెత్తించారు. అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకలు, కార్యకర్తలు ధర్నా కార్యక్రమాలు చేపట్టారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో జిహెచ్ఎంసి, హెచ్ఎండిఎ కార్యాలయాల వద్ద, నియోజకవర్గ కేంద్రాలలో బిఆర్ఎస్ నేతలు నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. మాజీ మంత్రులు, ఎంఎల్ఎలు, మాజీ ఎంఎల్ఎలు, ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలు నిరసనల్లో పాల్గొన్నారు. నాడు కాంగ్రెస్ నేతలు ఇచ్చిన హామీ మేరకు ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా చేయాలని డిమాండ్ చేశారు. ఉచితంగా అమలు చేసే వరకు ప్రజల తరపున ప్రభుత్వంపై పోరాడుతామని నినదించారు. ఎల్ఆర్ఎస్ అంటే ప్రజల నుంచి డబ్బులు దోచుకోవడమే అన్న కాంగ్రెస్ నేతలు..ఇప్పుడు ప్రజల నుంచి ఎందుకు డబ్బులు దోపిడీ చేస్తున్నారో చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. గురువారం అన్ని జిల్లా కేంద్రాల్లో కలెక్టర్లు, ఆర్‌డిఓలకు వినతిపత్రాలు ఇవ్వాలని నిర్ణయించారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
07-03-2024


## మా ప్రభుత్వాన్ని పడగొడతారట!

మొదటి పేజీ తరువాయి)..



యూనిట్ల ఉచిత కరెంటు, రూ.ఓ500కే గ్యాస్ సిలిండర్ పంపిణీకి చర్యలు తీసుకున్నాం. ఈ నెల 11న ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించనున్నాం. రైతు భరోసా కింద పెట్టుబడిసాయం అందించడంతోపాటు ప్రభుత్వ, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలను అందించాం.

### పదేళ్లు అధికారంలో ఉంటాం..

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం మూడు నెలలే, ఆరు నెలలే ఉంటుందని కేంద్రంలో మోదీ, రాష్ట్రంలో కేడీ అంటున్నారు. కేసీఆర్, మోదీలు పదేళ్లు అధికారంలో ఉండాలా? పేదల ప్రభుత్వాన్ని ఆరు నెలలు ఉండనీయరా? 40శాతం ఓట్లతో గెలిచిన ప్రజా ప్రభుత్వాన్ని పడగొడతారా? రైతుబిడ్డ సీఎం కుర్చీపై కూర్చుంటే ఓర్వలేరా? ఒకసారి టచ్ చేసి చూడండి.. మేం అగ్నికణికలై, మానవ బాంబులై పేల్చేస్తాం.
తమాషా చేస్తే పండబెట్టి తొక్కి పేగులు మెడకేసుకుని ఊరేగుతాం. నల్లమలలో పుట్టి తొక్కుకుంటూ ఇక్కడి వరకు వచ్చా.. ప్రగతిభవన్ కంచెలు బద్దలుకొట్టి బజారుకు ఈడ్చినోడిని. ఈ పాలమూరు బిడ్డకు తట్టా పార, వలసలే కాదు.. నీలాంటి వారిని బొందపెట్టడం కూడా తెలుసు. కాంగ్రెస్ కార్యకర్తల మీద ఆన.. పాలమూరు బిడ్డగా మాటిస్తున్నా.. తెలంగాణ గడ్డపై కాంగ్రెస్ పదేళ్ల పాటు అధికారంలో ఉంటుంది.

### ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారు..

రాష్ట్రానికి వచ్చిన ప్రధాన మంత్రికి మేం వినతులు ఇస్తే.. ఇక్కడి కొందరు సన్నాసులు ఇష్టమున్నట్టు మాట్లాడుతున్నరు. నేనేమీ మీలాగా ఇంట్లో తలుపులు మూసుకుని, కడుపులో తలకాయ, కాళ్లు పెట్టుకుని పడుకోలేదు. అతిథి సంస్కారంతో ముఖ్యమంత్రిగా బాధ్యత నెరవేర్చిన. రాష్ట్రానికి మేలు జరగాలన్న ఆలోచనతో ప్రధానికి సమస్యలు చెప్పిన. ఒకవేళ బీజేపీ ప్రభుత్వం సమస్యలు తీర్చకపోతే చాకిరేవు కాడ బట్టలు ఉతికినట్టుగా వారిని ఉతికే బాధ్యత నాదే. కేంద్రం సహకరించకపోతే అన్ని రాష్ట్రాలు తిరిగి కొట్లాడుతా..

### పదేళ్లలో వందేళ్ల విధ్వంసం..

రాష్ట్రంలో పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో వందేళ్ల విధ్వంసం జరిగింది. దుష్ట పాలనలో పందికొక్కుల్లా రాష్ట్రాన్ని దిగమింగారు. పాలమూరు-రంగారెడ్డి, భీమా, నెట్టెంపాడు, కోయల్‌సాగర్, సంగంబండ ప్రాజెక్టులను కుర్చీ వేసుకుని కట్టిస్తానని చెప్పిన కేసీఆర్.. తీవ్ర నిర్లక్ష్యం చేశారు. ఇప్పుడిప్పుడే రాష్ట్రాన్ని గాడినపెడుతున్నాం. గత మూడు నెలల కాంగ్రెస్ పాలనలో ఒక్క గంట అయినా ప్రజలకు దూరంగా ఉన్నామా? ఏం అన్యాయం చేశామని మోదీ, కేడీ మా ప్రభుత్వాన్ని కూలుస్తామని మాట్లాడుతున్నారు? ఆరు అడుగులు ఉన్నామంటూ దూలంలా పెరిగిన కొందరికి ఆవుదూడకున్నపాటి బుద్ధి కూడా లేదు.
బీఆర్ఎస్ అంటే బిల్లా రంగా సమితి. కేసీఆర్ తన కుమారుడు సీఎం కాకుండా రైతుబిడ్డ సీఎం అయ్యాడన్న అసూయతో మాట్లాడుతున్నారు. ఒంట్లో బాగాలేదన్నప్పుడు నల్లగొండకు ఏం కాసేందుకు వెళ్లారు? ప్రజలు ఓడించి బొక్కలు విరగ్గొడితే సిగ్గులేకుండా వీధుల్లో పడి కాంగ్రెస్‌ను తిడుతున్నారు.

### ఎదిరించి నిలబడతాం..

దేశంలో మోదీనైనా, రాష్ట్రంలో కేడీనైనా ఎదురించి నిలబడుతాం. తొడగొట్టి పడగొట్టే ధైర్యాన్ని పాలమూరు బిడ్డలే నాకు ఇచ్చారు. పాలమూరు బాధలు తీర్చే బాధ్యత నేను తీసుకుంటా. పాలమూరు జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులు, విద్య, వైద్యం, ఉద్యోగాల కల్పన కోసం రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేస్తాం. నియోజకవర్గాల్లో అభివృద్ధి పనులకు అనుమతులు, నిధులు వేగంగా మంజూరయ్యేందుకు చర్యలు చేపడతాం. ప్రజలు రాష్ట్రంలోని 14 పార్లమెంట్ స్థానాల్లో కాంగ్రెస్‌ను గెలిపించుకోవాలి..” అని రేవంత్ పిలుపునిచ్చారు.

## ఆగస్టు 7, 8న గ్రూప్-2

మొదటి పేజీ తరువాయి)..




మొదట గతేడాది ఆగస్టు 29,30 తేదీల్లో గ్రూప్ -2 పరీక్ష నిర్వహించడానికి కమిషన్ సన్నాహకాలు చేసింది. అయితే ఆ సమయంలో మరికొన్ని పోటీ పరీక్షలు ఉన్నందున వాయిదా వేయాలని అభ్యర్థులు డిమాండ్ చేయడంతో నవంబరు 2,3 తేదీలకు వాయిదా వేశారు. ఈ క్రమంలో ఎన్నికల షెడ్యూల్ రావడంతో గ్రూప్ 2 పరీక్షలను 2024 జనవరి 6,7 తేదీలకు మార్చారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారిన నేపత్యంలో ఈ ఏడాది జనవరి 6, 7వ తేదీల్లో జరగాల్సిన గ్రూప్ -2 పరీక్షలను టిఎస్‌పిఎస్‌సి వాయిదా వేసింది. ఈ పరీక్షలకు సుమారు 5.51 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. టిఎస్‌పిఎస్‌సి కమిషన్ సభ్యులు రాజీనామా చేయడంతో కొత్త కమిషన్ కొలువుతీరింది. తాజాగా ఆగస్టు 7,8 తేదీలలో గ్రూప్ 2 పరీక్షలు నిర్వహించాలని టిఎస్‌పిఎస్‌సి నిర్ణయించింది.

# గుర్తింపు పత్రం ఇచ్చేదెన్నడు?

- సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యేది ఎప్పుడు?
- గుర్తింపు పత్రం ఆలస్యంతో అటకెక్కుతున్న స్ట్రక్చర్ కమిటీ సమావేశాలు





టైమ్స్ ఆఫ్ వార్త - మందమర్రి:
తెలంగాణ శాసనసభ ఎన్నికల తర్వాత ఆ స్థాయిలో మినీ అసెంబ్లీ ఎన్నికలుగా భావించే సింగరేణిలో గత సంవత్సరం డిసెంబర్ 27న ఎన్నికలు నిర్వహించడం జరిగింది.అందులో సింగరేణి వ్యాప్తంగా 11 ఏరియాలో గుర్తింపు సంఘంగా సిపిఐ అనుబంధ కార్మిక సంఘం(ఎస్సిడబ్ల్యూయు) ఏఐటీయూసీ, ఆరు ఏరియాలలో కాంగ్రెస్ పార్టీ అనుబంధ కార్మిక సంఘం(ఎస్సిఎంఎల్యూ) ఐఎన్టీయూసీ విజయం సాధించాయి. ఎన్నికలు జరిగి రెండు నెలలు పూర్తైన నేటికి గుర్తింపు మాత్రం ఇవ్వకపోవడంతో యాజమాన్యంతో గెలిచిన సంఘాలు కార్మిక సమస్యలపై అధికారికంగా చర్చించడానికి అవకాశం లేకుండా పోయింది.

### నాడు ఎన్నికలపై ఉన్న పోరాటం నేడు గుర్తింపు పత్రంపై ఏది

టీబీజీకేఎస్ కాల పరిమితి ముగిసిందని అయినా ప్రభుత్వం ఎన్నికల నిర్వహించడం లేదని కోర్టుకు ఏఐటీయూసీ వెళ్లడంతో సింగరేణిలో ఎన్నికలు నిర్వహించే పరిస్థితి వచ్చింది. నాడు సంస్థ పరిరక్షణ కోసం రాజకీయ జోక్యం వద్దంటూ కార్మిక సంఘాల ఎన్నికల నిర్వహించాలని కోర్టుకు పోవడంలో ఉన్న శ్రద్ధ నేటికీ ఇంకా గుర్తింపు పత్రం ఇవ్వకపోవడంపై ఎందుకు పోరాటం చేయడం లేదని, గెలిచాక పోరాటం ఎందుకో తగ్గిందని కార్మికులు అనుకుంటున్నారు. కానీ అధికారిక కార్యక్రమాలకు మాత్రం గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు అంటూ ఏఐటియుసి, ఐఎన్టి యుసి లో వేదికలు పంచుకుంటున్నారు. ఒకటి, రెండు రోజుల క్రితం ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారా మయ్య గుర్తింపు పత్రం ఇవ్వకపోతే ఆందోళనకు దిగుతామని రెండు నెలల తర్వాత ప్రకటించడంలో ఆంతర్యం ఏమిటని కార్మికులు గుసగుసలాడుకుంటున్నారు. గుర్తింపు పత్రం ఎంత ఆలస్యమైతే అంత కాలం అధికంగా అధికారంలో కొనసాగవచ్చననే ఉద్దేశ్యంతో గుర్తింపు పత్రం ఆలస్యమైన పర్వాలేదనే భావన తోనే ఏఐటీయూసి అగ్రనాయ కులు వ్యవహరిస్తున్నారనే అనుమానం కార్మికులలో నెలకొంది. ప్రతిపక్ష సంఘాలు మాత్రం గుర్తింపు మాత్రం ఇంకా యాజమాన్యం అధికారికంగా ఇవ్వనందున అన్ని యూనియన్ గుర్తించాలని లేదా వెంటనే అధికారికంగా గుర్తింపు పత్రమైన ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాయి.

### గుర్తింపు పత్రం లేక నిలిచిన స్ట్రక్చర్ సమావేశాలు

గెలిచిన సంఘాలతో కార్మిక సమస్యలపై యాజమాన్యం ప్రతినెల జీఎం స్థాయిలో, మూడు నెలలకు ఒకసారి డైరెక్టర్, కార్పొరేట్ స్థాయిలో నిర్ణయాత్మక(స్ట్రక్చర్)సమావేశాలు నిర్వహిస్తారు. కానీ గతంలో ఉన్న టీబీజీకేఎస్ ఈ సమావేశాలకు మంగళం పాడగా, ప్రాతినిధ్య సంఘంగా ఉన్న ఏఐటీయూసీ సైతం వీటిపైన మిన్నకుండి పోయింది.కానీ నేడు గెలిచి రెండు నెలలు జరుగుతున్న స్ట్రక్చర్ సమావేశాలు లేకపోవడంతో మళ్లీ ఈ సమావేశాలు అటకెక్కాయని కార్మికులు గుసగుసలాడుకుంటున్నారు. అధికారిక గుర్తింపు పత్రం లేనిదే యాజమాన్యంతో కార్మిక సంఘాలు స్ట్రక్చర్స్ కమిటీ సమావేశాలు నిర్వహించడం సాధ్యం కాదు.అదే విధంగా మైన్ పిట్ స్థాయిలోనూ సేఫ్టీ, మైన్స్ కమిటీలు సైతం నిర్వహించడానికి సాధ్యం కాకపోవడంతో గుర్తింపు పత్రం రాని గెలుపు వలన లాభం ఏమిటని,ఓడిన సంఘాల మాదిరిగా వినతి పత్రాలు ఇచ్చుకుంటూ పోతే ఏమి లాభమని పలువురు కార్మికులు అభిప్రాయపడుతున్నారు. కాగా గత ఎన్నికల్లో టిబిజికెఎస్ గుర్తింపు కార్మిక సంఘంగా గెలిచినప్పుడు ఎన్నికల్లో టిబిజికేఎస్ అధికార దుర్వినియోగానికి పాల్పడి, గెలిచిందని ఆరోపిస్తూ, పోరాటం చేసి, కేంద్ర లేబర్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి,లేబర్ కమిషనర్ నియమాలి ప్రకారం రెండు సంవత్సరాలకే గుర్తింపు హోదా ఉండాలని ఉత్తర్వులను ఇప్పించామని ఏఐటీయూసీ నాయకులు ఆ సమయంలో ప్రచారం నిర్వహించగా, నేడు అదే ఏఐటియుసి నాయకులు వారు గెలిచిన తర్వాత మాత్రం గుర్తింపు పత్రం నాలుగు సంవత్సరాల కాల వ్యవధితో ఇవ్వాలని లాబీయింగ్ ప్రారంభించడం విశేషంగా చెప్పావచ్చును.

### సమస్యలతో సతమతమవుతున్న కార్మికులు

బొగ్గు గని కార్మికులకు ఆదాయపన్నుల్లో కేంద్ర ప్రభుత్వం ఎలాంటి రాయితీలు ఇవ్వకపోవడం మూలంగా ఇప్పటికే సంవత్సర కాలంలో మూడు,నాలుగు నెలల జీతము ఐటీ రూపేనా కోతలకు పోతుందని కార్మికులు గగ్గోలు పెడుతున్నారు. కోలిండియాలో అలవెన్సుపై ఐటి మాఫీ చేసిన ఒప్పందాన్ని ఇప్పుడైనా గెలిచిన సంఘం యాజమాన్యంతో అధికారికంగా చర్చించి, అమలు చేయిస్తే కార్మికులకు కొద్దిమేర ఉపశమనం కలుగుతుందని కార్మికులు భావిస్తున్నారు. దీనితోపాటే సొంతింటి కల, మారు పేర్ల మార్పు, కారుణ్య నియామకాల్లో అవినీతి, కొత్త భూగర్భ గనుల కేటాయింపు, పలు క్యాడర్ స్కీముల్లో,మార్పులు కోలిండియా ఒప్పందాల అమలు వంటి సమస్యల పరిష్కారంపై కార్మికులు ఎదురుచూస్తున్నారు.

### రాజకీయ వేదికలకు పరిమితమవుతున్న గెలిచిన సంఘాల నాయకులు

రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఓడిపోయి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సింగరేణి పలు సమస్యలపై యాజమాన్యం,రాష్ట్ర ప్రభుత్వం కలిసి నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో గుర్తింపు,ప్రాతినిధ్య సంఘాలంటూ ఆ యూనియన్ల పెద్ద నాయకులు అదే రాజకీయ నాయకులతో కలిసి వేదికలు పంచుకుంటున్నారే తప్ప గుర్తింపు పత్రం తీసుకొని అధికారికంగా సమస్యలపై యాజమాన్యంతో చర్చించడంపై శ్రద్ధ చూపడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఒక్కవైపు ఇటీవల ముగిసిన రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్, సిపిఐ పార్టీలు పొత్తు పెట్టుకొని, పొత్తు ఒప్పందంలో భాగంగా కొత్తగూడెం నియోజకవర్గంలో సిపిఐ అభ్యర్థి ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కూనంనేని సాంబశివరావు సిపిఐ, కాంగ్రెస్ కూటమి అభ్యర్థిగా విజయం సాధించి,ప్రభుత్వంలో కొనసాగుతుండగా, మరోవైపు క్రింది స్థాయి నాయకులు మాత్రం సింగరేణిలో రాజకీయ జోక్యం వద్దు అంటూ ప్రకటనలు చేస్తుండటం కొస మెరుపు.

### గుర్తింపు పత్రం ఇవ్వండి లేదా అన్ని యూనియన్లను ఆహ్వానించండి

సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు)
రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మందా నరసింహా రావు



గుర్తింపు పత్రం విషయమై ఇప్పటికే సెంట్రల్ లేబర్ కమీషనర్, డిప్యూటీ లేబర్ కమీషనర్ల తోపాటు సింగరేణి సిఎండి, డైరక్టర్లకు లేఖ రాశామని, లేబర్ కమిషనర్ వద్ద చేసుకున్న ఒప్పందం ప్రకారం సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో గెలిచిన సంఘాలకు 2 సంవత్సరాల కాల పరిమితితో కూడిన గుర్తింపు పత్రం ఇచ్చి, సమావేశాలు నిర్వ హించి, కార్మికుల సమస్యలు పరిష్కరించాలి. లేదా గుర్తింపు పత్రం ఇచ్చేంతవరకు అన్ని యూనియన్లతోనైనా కమిటీ సమావేశాలు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నాము.

## జిడిపి 8 శాతానికి చేరొచ్చు

ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్



**న్యూఢిల్లీ :** ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (20223-24) భారతదేశం జిడిపి (స్థూల దేశీయోత్పత్తి) 8 శాతాన్ని తాకవచ్చని ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ పేర్కొన్నారు. ప్రభుత్వం రెండో ముందస్తు అంచనా వేసిన 7.6 శాతం కంటే వేగంగా వృద్ధి చెందుతోందని ఆయన తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జిడిపి వృద్ధి రేటు 7.6 శాతం కంటే 8 శాతానికి చేరుకోవచ్చని చెప్పడానికి ఎలాంటి సందేహం లేదని ఆయన అన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో భారత ఆర్థిక వ్యవస్థ 7 శాతం చొప్పున వృద్ధి చెందుతుందని ఆర్‌బిఐ గవర్నర్ ఆశాభావం వ్యక్తం చేశారు. 2024 జనవరిలో ద్రవ్యోల్బణం రేటు 5.1 శాతానికి తగ్గినప్పటికీ ఆందోళనలు ఇంకా కొనసాగుతున్నాయని ఆర్‌బిఐ గవర్నర్ చెప్పారు. ప్రపంచ భౌగోళిక రాజకీయ అనిశ్చితులు కొనసాగుతున్నాయని, సరఫరా గొలుసు కూడా సవాలుగా ఉందని, ఆహార పదార్థాల ధరలు కూడా ఆందోళన కలిగిస్తున్నాయని ఆయన అన్నారు. ప్రస్తుతం ద్రవ్యోల్బణం రేటు 5.1 శాతానికి తగ్గిందని, అయితే ఇది ఆర్‌బిఐ లక్ష్యం 4 శాతానికి ఇంకా 110 బేసిస్ పాయింట్ల దూరంలో ఉందన్నారు. ద్రవ్యోల్బణం రేటును 4 శాతానికి తీసుకురావడమే ఆర్‌బిఐ లక్ష్యమని తెలిపారు. పేటీఎం పేమెంట్స్ బ్యాంక్‌పై తీసుకున్న చర్యపై వచ్చిన విమర్శలపై ఆర్‌బిఐ గవర్నర్ స్పందించారు. ఆర్‌బిఐ చర్య నియంత్రిత సంస్థకు వ్యతిరేకంగా ఉందని, ఏ ఫిన్‌టెక్ కంపెనీకి వ్యతిరేకంగా కాదని అన్నారు.

## నేడు లోక్‌సభ అభ్యర్థుల జాబితా?

### నేడు అభ్యర్థుల జాబితా.. తొలుత 14, తర్వాత 3 సీట్లకు అభ్యర్థులను ప్రకటించే ఛాన్స్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :
రాష్ట్రంలో పోటీ చేయనున్న కాంగ్రెస్ లోక్‌సభ అభ్యర్థుల్లో కొందరిని ఆ పార్టీ అధిష్ఠానం గురువారం ప్రకటించే అవకాశం ఉంది. దిల్లీలో జరగనున్న పార్టీ కేంద్ర ఎన్నికల కమిటీ భేటీలో ఈ మేరకు నిర్ణయం తీసుకోనుంది. అభ్యర్థుల ఎంపికలో ఆచితూచి వ్యవహరిస్తున్న కాంగ్రెస్ నాయకత్వం అసెంబ్లీ ఎన్నికల వేళ ఇచ్చిన హామీ మేరకు ప్రాధాన్యత ఇవ్వాలని భావిస్తోంది. తెలంగాణలో లోక్‌సభ అభ్యర్థుల ఎంపికపై బుధవారం హస్తినలో కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశం కానుంది. ఈ భేటీకి పిసిసి అధ్యక్షుడి హోదాలో సిఎం రేవంత్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ దీపాదాస్ మున్సీ, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పాల్గొనే అవకాశం ఉంది. స్క్రీనింగ్ కమిటీలో చర్చించిన అభ్యర్థులు జాబితాతో దీపాదాస్ మున్షీ ఇప్పటికే ఢిల్లీలో మకాం వేశారు. శాసనసభ ఎన్నికల సమయంలో పార్లమెంటు అభ్యర్థులుగా అవకాశం ఇస్తామన్న హామీ మేరకు ఆయా నియోజకవర్గాలను వారికే ఇవ్వాలని అధిష్ఠానం సూచించినట్లు తెలు స్తోంది. రాష్ట్రంలో అధికార పగ్గాలు చేపట్టి ఊపు మీదున్న కాంగ్రెస్ పార్లమెంటు ఎన్నికల్లోనూ వీలైనన్నీ ఎక్కువ సీట్లు దక్కించుకునేలా ప్రణాళి కలు రచిస్తోంది. ఇందులో భాగంగానే అభ్యర్థుల ఎంపికలోనూ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. లోక్‌సభ నియోజకవర్గాల వారీగా వరంగల్ నుంచి దొమ్మాటి సాంబయ్యతో పాటు స్టేషన్ ఘన్‌పూర్ నుంచి ఎంఎల్ఎగా పోటీ చేసిన ఇందిర పేరును ప్రతిపాదించినట్లు సమాచారం. నాగర్ కర్నూల్ నుంచి మాజీ ఎంపీ మల్లు రవి పేరును దాదాపు ఖరారు చేసినట్టుగా తెలుస్తోంది. మహబూబాబాద్ నుంచి కేంద్ర మాజీ మంత్రి బలరాం నాయక్‌ను బరిలోకి దించే అవకాశం ఉంది. ఖమ్మం సీటును మంత్రి పొంగులేటి సోదరుడు ప్రసాద్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి సతీమణి నందిని, మంత్రి తుమ్మల కుమారుడు యుగంధర్ ఆశిస్తున్నారు. మరోవైపు జిల్లాలో ఓ సామాజికవర్గానికి ఓట్లు ఎక్కువ ఉన్నందున రాజేంద్ర ప్రసాద్ అనే నేత పేరునూ పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. కరీంనగర్ నుంచి అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి లేదా ఎంఎల్‌సి జీవన్‌రెడ్డికి టికెట్ ఇచ్చే అవకాశం ఉంది. పెద్దపల్లి నుంచి గడ్డం వంశీకృష్ణ లేదంటే ఓ మాజీ ఎంపిని బరిలోకి దించవచ్చని తెలుస్తోంది. నిజామాబాద్ నుంచి మాజీ ఎంఎల్ఎ ఇరా వత్రి అనిల్ కుమార్, ఎంఎల్‌సి జీవన్‌రెడ్డి పేర్లు పరిశీలనలో ఉన్నాయి. మెదక్ నుంచి నీలం మధుకు టికెట్ ఇవ్వాలని పార్టీ వర్గాలు యోచిస్తున్న ట్లు సమాచారం.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066